ప్రజావీక్షణం దినపత్రిక
విలేకర్లు కావలెను
అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో
ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ
ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా.?
బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా.?
అయితే రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా
జిల్లాలు, మండలాల వారీగా నిబద్ధతతో
పని చేసే విలేకరులు కావలెను
PJV ప్రజా వీక్షణం టీవి
9866330400


# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in సంపుటి:16 సంచిక :198 12 శుక్రవారం, జూన్ 2026 పేజీలు : 08 వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari


## దేశాభివృద్ధికి విద్య, వైద్యమే

# బలమైన పునాది



- విద్య,వైద్యంతోనే వికసిత్ భారత్-2047 లక్ష్యం సాధ్యం
- వెనకబాటు నిర్మూలనకే యంగ్ ఇండియా స్కూల్స్ నిర్మాణం - సామాజిక వెనకబాటుకు విద్యలేమి కారణంగా తేలింది- తెలంగాణ అభివృద్ధి నమూనాపై ప్రత్యేకంగా ప్రస్తావన
- నీతి ఆయోగ్ సమావేశంలో సిఎం రేవంత్ ప్రసంగం - తెలంణాకు ఐఐఎం అసవరాన్ని గుర్తించాలని వినతి
- ప్రధాని మోడీతో ప్రత్యేక భేటీలో పలు ప్రాజెక్టులపై చర్చ

న్యూఢిల్లీ,జూన్11 (ప్రజా వీక్షణం)

దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్–2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. తెలంగాణ కులసర్వేలో భూమి, డబ్బు కంటే విద్యే సామాజిక వెనుకబాటుకు కారణమని తేలిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం ఢిల్లీలో జరిగిన 11వ నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. నీతి ఆయోగ్ వేదికగా కులగణన తర్వాత తెలంగాణ అభివృద్ధి నమూనాను వివరించారు.

మిగతా 2 లో

## పాలనలో డిజటలైజేషన్‌కు

# ప్రాధాన్యం

- కొత్తగా పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ
- విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్
- వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047'
- నీతి ఆయోగ్ భేటీలో సిఎం చంద్రబాబు వెల్లడి

న్యూఢిల్లీ,జూన్11 (ప్రజా వీక్షణం)



పాలనలో డిజటలైజేషన్‌కు ప్రాధాన్యం ఇస్తున్నామని అలాగే ఏపీలో కొత్త పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.విద్యార్థుల కోసం ఏఐ లెర్నింగ్, క్వాంటం టెక్నాలజీస్, అడ్వాన్స్‌డ్ ప్రోగ్రామ్స్ తీసుకువస్తామని పేర్కొన్నారు. ఢిల్లీలో గురువారం నీతి ఆయోగ్ 11వ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. 'వికసిత్ భారత్ 2047' లక్ష్యానికి అనుగుణంగా 'స్వర్ణాంధ్ర 2047' ప్రతిష్ఠాత్మక విజన్ ప్లాన్‌ను సమర్పించారు.



# సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

- దొంగ ఓట్లు తొలగిస్తే భయపడాలా
- విపక్షాల తీరుపై మండిపడ్డ బిజెపి నేత రామచంద్రరావు

2 లో



# అద్దె భవనాలకు ఇక స్వస్తి

- ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు
- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే లక్ష్యం- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

2

## కవిత టిఆర్ఎస్ పార్టీకి చిక్కులు

- పార్టీ గుర్తింపుపై ఇసికి అభ్యంతరాలు

న్యూఢిల్లీ,జూన్11 (ప్రజా వీక్షణం)



ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటు చేసు కుంటున్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' టిఆర్ఎస్ పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవు తున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

## నామినేషన్ తిరస్కరణ వ్యవహారం

- సుప్రం కోర్టులో మీనాక్ష నటరాజన్ పిటిషన్
- నేడు విచారణ చేస్తామని చెప్పిన సుప్రీం

న్యూఢిల్లీ,జూన్11 (ప్రజా వీక్షణం)

మధ్యప్రదేశ్ నుంచి మీనాక్షి నటరాజన్ రాజ్యసభకు దాఖలు చేసిన నామినేషన్ తిరస్కరణకు గురైన క్రమంలో.. ఈ అంశంపై తక్షణమే విచారణ చేపట్టాలని మీనాక్షి గురువారం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆ పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు వెల్లడించింది. మీనాక్షీ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదిస్తున్నారు. తప్పుడు రీతిలో మీనాక్షి నామినేషన్‌ను తిరస్కరించినట్లు ఆయన కోర్టుకు తెలిపారు.



# ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

- భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులు
- రవాణామంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

సిద్దిపేట,జూన్11 (ప్రజా వీక్షణం)


రాబోయే 2027 గోదావరి పుష్కరాల కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఇప్పటికే గోదావరి తీర ప్రాంతాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామన్నారు. పుష్కరాలకు ఆర్టీసి ప్రత్యేక బస్సులు నడుపుతుందన్నారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్‌లైన్స్ రోడ్డు ఉన్న హుస్నాబాద్‌ను మరింత అభివృద్ధి చేస్తున్నామని.. డ్రైనేజీ సిస్టమ్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

మిగతా 2 లో

# ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

- అక్కడి భూములు ఫార్మా కోసం సేకరించాం -వాటిని మార్పు చేస్తే చట్టం ఒప్పకోదు- జర్నలిస్టులకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలి
- మీనాక్షనటరాజన్‌కు తెలంగాణ కాంగ్రెస్ వెన్నుపోటు
- వందకోట్ల ప్రజాధనంతో సిఎం సొంతిల్లు నిర్మాణం
- మాజీమంత్రి హరీష్ రావు ఘాటు విమర్శలు

2 లో





# ప్రకృతి పంటలే మన ఆరోగ్యానికి రక్ష

- రసాయన పంటలతో రకరకాల రోగాలు
- రైతు సమ్మేళనంలో కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్,జూన్11 (ప్రజా వీక్షణం)

దేశంలో మామిడికాయ తినాలంటే భయపడే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు.రసాయన ఎరువులతో పండించిన ఆహారం ప్రాణాలకు చేటుగా మారిందన్నారు. ప్రకృతి పంటలను పపండించి తింటేనే మన ఆరోగ్యానికి రక్ష అన్నారు.

మిగతా 2 లో

## ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి ఘటన

- కాల్పుల్లో ముగ్గురు నావికుల మృతి: ధృవీకరించిన మంత్రి

న్యూఢిల్లీ,జూన్11 (ప్రజా వీక్షణం)

ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న సెటెబె వాణిజ్య నౌకపై అమెరికా జరిపిన దాడి కలకలం సృష్టించింది. దాడి సమయంలో నౌకలో 24 మంది భారతీయ సిబ్బంది ఉండగా.. వారిలో ముగ్గురు నావికులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని షిప్పింగ్ మినిస్టర్ సర్బానంద సోనోవాల్ ధ్రువీకరించారు.

ప్రజావీక్షణం దినపత్రిక
ఎడిటర్: కె. శ్రావణ్ కుమార్

# దేశాభివృద్ధికి విద్య, వైద్యమే బలమైన పునాది

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ డబ్బు, భూమి కంటే విద్యే సామాజిక వెనుకబాటుతనాన్ని ప్రభావితం చేస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కులసర్వే వివరాలను ప్రస్తావించారు. దేశంలో ఏ రాష్ట్ర సీఎం, అధికారులైనా వచ్చి తెలంగాణలో తాము కడుతున్న 'యంగ్ ఇండియా స్కూల్స్' చూడాలని సూచించారు. సంతోషంగా తాము దగ్గరుండి చూపిస్తామని పేర్కొన్నారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఇంజిన్లుగా ఉన్న టాప్-6 నగరాల కోసం రూ.6 లక్షల కోట్లతో 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని పీఎంవోకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశ అభివృద్ధి అంటే ప్రజల అభివృద్ధే.. విద్య, ఆరోగ్యమే దానికి బలమైన పునాది అని వ్యాఖ్యానించారు. వికసిత్ భారత్-2047 లక్ష్యం నెరవేరాలంటే ప్రతి పౌరుడికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలని సూచించారు. యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందించేందుకే 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ' ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. స్కిల్స్ యూనివర్సిటీ నిర్వహణలో ఆనంద్ మహీంద్రా, శ్రీనిరాజు వంటి కార్పొరేట్ దిగ్గజాలు భాగస్వామ్యంగా ఉన్నాయని వెల్లడించారు. టాటా గ్రూప్ సహకారంతో రూ.2,100 కోట్ల పెట్టుబడితో రాష్ట్రంలోని ఐటీఐలను ఆధునిక శిక్షణ కేంద్రాలుగా మారుస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. 'తెలంగాణ రైజింగ్' విజన్- 2034 నాటికి వన్ ట్రిలియన్ డాలర్లు.. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. హైదరాబాద్‌కు ఐఐఎం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తెలంగాణకు అంతర్జాతీయ వర్సిటీలు.. హైదరాబాద్‌లో 'యూనివర్సిటీ ఆఫ్ లండన్' ఆఫ్ షోర్ క్యాంపస్ ఏర్పాటు చేయడం తొలి విజయమని చెప్పుకొచ్చారు. ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, బెంగళూరు నగరాల అభివృద్ధికి 'ఎం-6 టాస్క్‌ఫోర్స్' ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ 6 ప్రధాన నగరాల మౌలిక వసతుల కోసం ఒక్కో నగరానికి రూ.6 లక్షల కోట్ల ప్రత్యేక నిధిని కేంద్రం ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్, మెట్రోఫేజ్-2, మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీకి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని సూచించారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అనుమతులు, సెమీ కండక్టర్ పరిశ్రమల ఏర్పాటుకు కేంద్రం మద్దతు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇదిలావుంటే సమావేశానంతరం సిఎం ప్రధాని మోడీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తెలంగాణకు సంబంధించి వివిధ ప్రాజెక్టుల అనుమతులపై చర్చించారు. మూసీ రివర్ ఫ్రంట్, ట్రిపుల్ ఆర్, మెట్రో రెండో దశ తదితర ప్రాజెక్టులపై చర్చించారు.

## సంపాదకీయం

# మమత అరాచకాలకు కాంగ్రెస్ అండ !

మాసిన మూలు వావాయి చెప్పులు...ముతక చీర..చంకలో సంచీ వేసుకుని సామాన్య స్త్రీలా కనిపించే ఆహార్యంతో ..పదిహేనేళ్లపాటు బెంగాల్‌ను ఏలిని మమతా బెనర్జీ, ఆ రాష్ట్రాన్ని ఎంతమేరకు భ్రష్టు పట్టించాలో అంతగా భ్రష్టు పట్టించారు. ఏం సాధించారంటే ఏమీ లేదు. అధికారం కోసం ఎంతకైనా తెగించడం అలవాటు చేసుకున్నారు. సంసారం పిల్లలు లేరు. అయినా మేనల్లుడిని పెట్టుకుని బెంగాల్‌లో రాజ్యమేలారు. నందిగ్రామ్‌తో రాష్ట్రంలోకి పరిశ్రమలు రాకుండా అడ్డుకుని, ప్రజల్లో మంచి ఇమేజ్ సాధించి..అదే ప్రజలను రాచిరంపాన పెట్టిన రాక్షసిగా పేరుగడించారు. పదిహేనేళ్లుగా అధికార మదంతో తనకు తిరుగులేదనిపించారు. అన్నింటికి మించి భారత భద్రతకు విఘాతం కలిగించారు. పొరుగునే ఉన్న బంగ్లాదేశీయులు యధేచ్ఛగా బెంగాల్లోకి గోడదూకారు. ఇక్కడే తిష్టవేశారు. వారిని ఓటు బ్యాంకుగా మలచుకున్న మమత బెనర్జీ దేశానికి సవాల్ విసిరిన అక్రమ వలసదారుల ఆగడాలను గుర్తించలేదు. తనకు తిరుగులేదని భావించి అనరాచక పాలనకు తెరతీసారు. రేప్‌లు, మర్డర్లు, దోపిడీలు, దొమ్మీలు జరుగుతున్నా.. పట్టించుకోలేదు. సామాన్యులు భయంభయంగా బతికారు. బిజెపి దెబ్బతో ఇప్పుడు దిమ్మతిరిగి నేలమీద పడ్డారు. తన ఉనికికే సవాల్‌గా మారింది. దీంతో కాంగ్రెస్‌తో కాళ్బేరానికి వచ్చారు. అందుకే మమతాబెనర్జీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. టీఎంసీ సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన 3 రోజులకే మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం ఆమె అస్సాం సీఎం హిమంత శర్మతో సమావేశమయ్యారు. త్వరలో ఆమె బీజేపీలో చేరతారని సమాచారం. అస్సాంకు చెందిన సుష్మితా దేవ్ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి సంతోష్ మోహన్ దేవ్ కుమార్తె. గతంలో ఆమె అస్సాంలోని సిల్చార్ నుంచి గెలుపొందారు. ఇకపై అస్సాంలోనే రాజకీయాలు చేస్తానని, బెంగాల్‌లో కాదని ఆమె స్పష్టం చేశారు. తాజాగా ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. దీంతో అక్కడ దాదాపు టిఎంసి ఖాళీ అవుతోంది. నిజానికి ప్రాంతీయ పార్టీలు ఇంతగా దెబ్బతిన్న దాఖాలు ఏ రాష్ట్రం లోనూ లేవు. మమత మీద విశ్వాసం లేదంటే ఆమె ఎంతగా నియంతలా వ్యవహరించారో తెలిసిపోతోంది. ఇప్పటికే అసెంబ్లీలో ఎమ్మెల్యేలు వేరుకుంపటి పెట్టుకున్నారు. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు. దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. జగదీశ్ చంద్ర మసునియా, ఖలి ఉర్ రహమాన్, అబు తాహిర్ ఖాన్, పార్థ భౌమిక్, బాపి హల్దార్, మాలా రాయ్, మితాలీ బాగ్, దీపక్ అధికారి, కాలీపాద సొరేన్, జూన్ మాలియా, అరూప్ చక్రవర్తి, షర్మిలా సర్కార్, అసిత్ కుమార్, శతాబ్ది రాయ్, రచనా బెనర్జీ కూడా తిరుగుబాటుదారుల బృందంలో ఉన్నారు. టీఎంసీకి లోక్‌సభలో 28 మంది సభ్యులుండగా 19 మంది రెబల్స్‌గా ప్రకటించుకున్నారు. మరోవైపు పశ్చిమబెంగాల్ శాసనసభకు ఇటీవల ఎన్నికైన 80 మంది టీఎంసీ ఎమ్మెల్యేల్లో 64 మంది తిరుగుబాటు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎమ్మెల్యేలు, ఎంపీల్లో చీలికలు, నేతల రాజీనామాల నేపథ్యంలో ఆ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ నేత సోనియాగాంధీ ప్రతిపాదించినట్టు సమాచారం. మమతను దారికి తెచ్చుకోవడానికి, బెంగాల్లో కాలు మోపడానికి కాంగ్రెస్‌కు ఇదొక్కటే అవకాశం. అయితే ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం. ఇటీవల జరిగిన బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ అధికారం కోల్పోయి, బీజేపీ పాలన ప్రారంభమైన దరిమిలా.. టీఎంసీలో అంతర్గత కుమ్ములాటలు ప్రారంభమయ్యాయి. మరోవైపు బీజేపీ నుంచి ఒత్తిళ్లు కూడా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బీజేపీ ఒత్తిళ్ల నుంచి బయటపడేందుకు టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేయడమే పరిష్కారమని సోనియా సూచించినట్టు తెలిసింది. మరోవైపు, అభిషేక్ బెనర్జీ కాంగ్రెస్ నేత రాహుల్‌తో భేటీ అయ్యారు.టీఎంసీ అగ్రనేతలుగా ఉన్న వారు పార్టీపై తిరుగుబాటు జెండా ఎగరేయడంతో పాటు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమికి మద్దతిస్తామని ప్రకటించారు. దీంతో పార్టీ భవితవ్యంపై మమత తల్లడిల్లుతున్నారు. భవిష్యత్తులో వచ్చే ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు సాగాలన్నది మరింత ఇబ్బందికరంగా మారింది. 64 మంది ఎమ్మెల్యేలు.. రితబ్రత బెనర్జీ నేతృత్వంలో చీలిపోగా, 28 మంది ఎంపీల్లో 20 మంది కకోలీ ఘోష్ దస్తీదార్ నేతృత్వంలో విడిపోయి.. ఎన్డీయేకు మద్దతిస్తామని, తమను ప్రత్యేక సమూహంగా గుర్తించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖరాశారు. ఈ పరిణామాలతో టీఎంసీ పార్టీ మమత చేతుల్లోంచి జారిపోయే ప్రమాదం ఏర్పడింది. చీలిక వర్గాలకు 'గుర్తింపు' లభిస్తే.. పార్టీ గుర్తు, జెండా సహా టీఎంసీ ఆస్తులపైనా హక్కులు లభించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో మమతా బెనర్జీ ఢిల్లీలో సోనియాగాంధీని కలుసుకుని సుదీర్ఘంగా చర్చలు జరిపారు. అనంతరం బుధవారం కూడా మరోసారి ఇరువురు భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే సోనియాగాంధీ.. విలీన ప్రతిపాదనను మమత ముందు ఉంచారని టీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్‌లో విలీనం చేయడం ద్వారా బలమైన ప్రతిపక్షంగా బీజేపీని ఎదుర్కొనేందుకు అవకాశం ఉంటుందని ఆమె సూచించారని పేర్కొన్నాయి. టీఎంసీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే, మమతా బెనర్జీకి కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షురాలి పదవితోపాటు ఆమె మేనల్లుడు అభిషేక్ బెనర్జీకి ప్రధాన కార్యదర్శి పదవులు ఇస్తామని సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టు తెలిపాయి. ఈ ప్రతిపాదనపై తక్షణమే నిర్ణయం తీసుకోలేనని, కొన్ని రోజుల సమయం కావాలని మమత కోరినట్టు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి.టీఎంసీ విలీన ప్రతిపాదన వార్తలపై బెంగాల్ కాంగ్రెస్ విభాగం సీనియర్ నాయకులు తీవ్రస్థాయిలో స్పందిస్తున్నారు. అక్రమార్కులు, అన్యాయాలు చేసిన పార్టీని కాంగ్రెస్‌లో ఎలా కలుపుకొంటారని నిలదీస్తున్నారు. అధికారికంగా దీనిపై ప్రకటన వచ్చాక తమ నిర్ణయం వెల్లడిస్తామని కొందరు నేతలు తెలిపారు. దీంతో కాంగ్రెస్‌కు కూడా చిక్కులు తప్పేలా లేవు. గతంలో కాంగ్రెస్ పార్టీతోనే రాజకీయాల్లోకి ప్రవేశించిన మమత.. 28 ఏళ్ల కిందట 1998లో కాంగ్రెసతో విభేదించి తృణమూల్ కాంగ్రెస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. వరుసగా మూడు సార్లు బెంగాల్ ఎన్నికల్లో విజయం దక్కించుకుని అధికారంలోకి వచ్చారు.అయితే ఆమె పార్టీని కూడా సరిగా నడపలేరని తాజా పరిణామాలు రుజువు చేస్తున్నాయి. ఎన్నో అక్రమాలు చేఇవుంటే తప్ప ఇప్పుడు బిజెపికి భయపడాల్సిన అవసరం లేదు.

# సర్ ప్రక్రియపై ఎందుకంత భయం

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట,జూన్11 (ప్రజా వీక్షణం)

సర్ ప్రక్రియపై బురదజల్లడమే పనిగా ప్రతిపక్షాలు పెట్టుకున్నామయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. ఎందుకంత భయమో చెప్పాలన్నారు. దొంగోట్లను తొలగించడం ఎన్నిక లసంఘం విధి అన్నారు. గతంలో ఎస్ఐఆర్ నిర్వహించినప్పుడు భాజపా మద్దతిచ్చిందని, ఇప్పుడు మాత్రం రాజకీయ ప్రయోజనాల కోసం ప్రతిపక్షాలు భాజపాపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని రామచందర్‌రావు విమర్శించారు. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లి మండలం మాత్‌పల్లిలో నిర్వహిస్తున్న భాజపా జిల్లా స్థాయి శిక్షణ తరగతుల్లో రామచందర్‌రావు పాల్గొని మాట్లాడారు. కేరళ, కర్ణాటక, తెలంగాణ సహా పలు రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ పక్రియ కొనసాగుతోందన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రాంతంలోనే ఓటు వినియోగించేందుకు వీలు కల్పించడమే ఎస్ఐఆర్ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతుండటంతో ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రైతులు, విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాలను మోసం చేశాయని ఆరోపించారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన కోసమే ఎస్ఐఆర్ పక్రియను నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎంపీ రఘునందన్‌రావు తెలిపారు. దీనిని రాజకీయ కోణంలో చూడకుండా ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించాలని సూచించారు. ఎస్ఐఆర్ అమలులో ప్రభుత్వం పూర్తిస్థాయి పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు.

# ప్రత్యేక ప్రణాళికతో గోదావరి పుష్కరాలు

మొదటిపేజీ తరువాయి

గురువారం హుస్నాబాద్ బస్టాండ్‌ని ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. బస్టాండ్‌లో ప్రయాణికులతో మాట్లాడి బస్సుల వివరాలు, మౌలిక సదుపాయాలు గురించి అడిగి మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు. పెరుగుతున్న పట్టణానికి అనుగుణంగా ఇంజినీరింగ్ కాలేజీ, టూరిజం, మెడికల్ కాలేజీ ఇండస్ట్రియల్ కారిడార్ ద్వారా అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ప్రయాణికుల సంఖ్య.. బస్టాండ్ రెవెన్యూ పరంగా ముందుందని తెలిపారు. ప్రతిరోజూ 35 వేల మంది ప్రయాణికులు ఇక్కడి నుంచి వెళ్తుంటారని చెప్పుకొచ్చారు. హుస్నాబాద్ బస్టాండ్‌ని పెద్ద షాపింగ్ మాల్‌గా అభివృద్ధి చేస్తామని.. మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# ప్రకృతి పంటలే మన ఆరోగ్యానికి రక్ష

మొదటిపేజీ తరువాయి

రసాయన ఎరువులతో పండించిన ఆహారం ప్రాణాలకు చేటుగా మారిందన్నారు. ప్రకృతి పంటలను పపండించి తింటేనే మన ఆరోగ్యానికి రక్ష అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై ఏర్పాటు చేసిన రైతు సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో పాలు తాగి 3 రోజులు ఆసుపత్రి పాలయ్యా. 20 ఏళ్లలో ఎప్పుడూ నాకు జ్వరం రాలేదు. బీపీ, షుగర్ లేదు. నరేంద్ర మోదీయే నాకు స్ఫూర్తి. ప్రస్తుతం.. భూమి అంతా కెమికల్స్‌తో నిండిపోయింది. రోగానికి కారకులం మనమే.. నివారించగలిగేది మనమే. ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం బ్జడెట్‌లో రూ.2,400 కోట్లు కేటాయించింది. ప్రకృతి వ్యవసాయం చేస్తే రెండు.. మూడేళ్లు లాభాలు రాకపోయినా, ఆ తర్వాత రైతులు కోటీశ్వరులవుతారు. ఆర్గానిక్ ఉత్పత్తులను కొనేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. రైతులు గమనించి ప్రకృతి వ్యవసాయం చేయాలని సూచించారు. ముందుగా సేంద్రీయ సాగు చేసే వాళ్లు కోటీశ్వరులు కావొచ్చు. బడ్జెట్‌లో రూ.2 లక్షల కోట్లు యూరియాకు ఖర్చు చేస్తున్నాం. రూ.1.20 లక్షల కోట్ల సొమ్ము విదేశాలకు పంపి యూరియా దిగుమతి చేసుకోవడం బాధాకరం. రాబోయే రెండేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో 25 వేల మంది రైతులను ప్రకృతి వ్యవసాయంవైపు మళ్లించేలా చర్యలు తీసుకుంటానని అన్నారు.. ప్రకృతి వ్యవసాయంతో వచ్చిన పంటకు మద్దతు ధర ఇచ్చేలా చూస్తాం. మన దేశ సొమ్మును విదేశాలకు పంపి ఆయిల్, బంగారం, ఎలక్ట్రానిక్ వస్తువులను కొంటున్నాం. అందుకే మేక్ ఇన్ ఇండియాతో స్వదేశీ ఉత్పత్తులను మోదీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని కేంద్రమంత్రి తెలిపారు.

# ఫ్యూచర్ సిటీని వందశాతం రద్దు చేస్తాం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,జూన్11 (ప్రజా వీక్షణం)

ఫ్యూచర్ సిటీని వందకు వంద శాతం బీఆర్ఎస్ రద్దు చేస్తుందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్వాకం వల్ల రూ.70వేల కోట్ల ఫార్మా పెట్టుబడులు పోయాయన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి భూములు వెనక్కి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భూములు ఫార్మాకు కాకుండా మార్పులు చేస్తే చట్టం అంగీకరించదన్నారు. ఫార్మాసిటీ కోసం తాను కూడా 17 ఎకరాల భూమి ఇచ్చాను. ఆ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వాడితే ఊరుకుంటామా అని అన్నారు. ఇప్పటికే పలువురు రైతులు ఈ భూములపై కేసులు వేశారు. జర్నలిస్టులపై ప్రేమ ఉంటే వివాదాలు లేని భూములు ఇవ్వొచ్చు కదా అన్నారు. . ఫ్యూచర్ సిటీలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చినా మేం వ్యతిరేకించం. పాత భూములనే వారికి ఎందుకు ఇవ్వరని హరీశ్‌రావు ప్రశ్నించారు. జర్నలిస్టులకు వెంటనే ప్రత్యామ్నాయ భూములు ఇవ్వాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ రాజ్యసభ అభ్యర్థిగా దాఖలు చేసిన పిటిషన్ తిరస్కరించడం వెనుక రాష్ట్రంలోని ఆ పార్టీ నేత హస్తం ఉందని హరీశ్ రావు ఆరోపించారు. ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందన్నారు. మీనాక్షి నటరాజన్‌పై కేసు ఉన్నట్లు తెలంగాణ నుంచే తమకు సమచారం అందిందని మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రే చెప్పారని హరీశ్ రావు స్పష్టం చేశారు. ఈ కేసును బీజేపీ మంత్రికి లీక్ చేసింది ఎవరని.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. మీనాక్షి నటరాజన్ కేసును లీక్ చేసింది ఎవరనే దానిపై ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్), జ్యుడీషియరీ ఎంక్వైరీ వేస్తావా? అంటూ సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ సవాల్ విసిరారు. ముఖ్యమంత్రి చెప్పిన వ్యక్తికి వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్ట్ ఇవ్వలేదని విమర్శించారు. అందుకే ఆ వ్యక్తి మధ్యప్రదేశ్ మంత్రికి సమాచారం ఇచ్చారని తెలిపారు. దీని వెనుక సీఎం రేవంత్ రెడ్డి అనుచరుడు ఉన్నారని చెప్పారు. రూ. 100 కోట్లతో తన నివాసం సమీపంలో బోధి పెవిలియన్ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి నివాసం నిర్మిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఈ ఇంటి నిర్మాణం కోసం పదుల సార్లు సీఎం అక్కడికి వెళ్లారని చెప్పారు. ఇనుప కంచెలకి రూ.17 కోట్లు.. రక్షణ కోసం, ఫుట్ బాల్ ఆడేందుకు రూ.10 కోట్లు కేటాయించారన్నారు. అలాగే కౌన్సిల్‌లో సీఎం ఛాంబర్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. పని చేయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇన్ని క్యాంపు కార్యాలయాలు ఎందుకని హరీశ్ రావు ప్రశ్నించారు. ప్రజాధనం వృధా చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 7 కోట్లతో జీవో ఇచ్చి ఇప్పటికే రూ.70 కోట్ల పైన ఖర్చు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు నగదు లేదు కానీ సీఎం సోకులకు రూ. వందల కోట్లు ఖర్చు పెడతారా? అంటూ హరీశ్ రావు అసహనం వ్యక్తం చేశారు.

# అద్దె భవనాలకు ఇక స్వస్తి

మొదటిపేజీ తరువాయి

ల్గ÷దరాబాద్,జూన్11 (ప్రజా వీక్షణం)

రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో ఆర్డీవో, తహసీల్దార్ మరియు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ భవనాలను హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గురువారం సచివాలయంలో తన కార్యాలయంలో రెవెన్యూ, హౌసింగ్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రిగారు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రెవిన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ సెక్రటరీ వి.పి. గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఎన్ని తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగుతున్నాయి, శిధిలావస్థ, పాలనకు అనువుగా లేని భవనాలు వివరాలను సేకరించారు. ప్రభుత్వ కార్యాలయాలు అ÷-దదె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండాలనే గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆలోచనకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రి స్పష్టం చేశారు. మొదటి దశలో అద్దె భావనాలల్లో, శిథిలావస్థలో ఉన్న 125 తహసీల్దార్ కార్యాలయాలు, 11 ఆర్డీవో కార్యాలయాలకు ఆధునిక సౌకర్యాలతో శాశ్వత భవనాలు నిర్మిస్తామని వెల్లడించారు. అలాగే అవసరమైన చోట్ల మరమ్మతులు చేపట్టడానికి నివేదికలు అందించాలని రెవెన్యూ సెక్రటరీని ఆదేశించారు. ఇందుకు అవసరమైన స్థలాలను తక్షణమే గుర్తించి నిర్మాణ పనులు వీలైనత త్వరితగతిన ప్రారంభించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని భవనాలు ఒకే నమూనాలో, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా డిజైన్ చేయనున్నట్లు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో చర్చించి డిజైన్లకు తుది రూపు ఇస్తామని చెప్పారు. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా ఈ భవనాల నిర్మాణం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత కూడా రెవెన్యూ కార్యాలయాలు ప్రజలకు సౌకర్యవంతంగా లేకపోవడంతోపాటు చాలా వరకు అ÷-దదె భవనాలలోనే కొనసాగుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వం ముందుచూపు లేకుండా, ప్రణాళికాబద్ధత లేకుండా మండలాల పునర్విభజన చేపట్టిందని, కొన్ని మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలోకి వచ్చే విధంగా రూపొందించిందని మంత్రి విమర్శించారు. అనేక కార్యాలయాల్లో కనీస వసతులు లేకపోవడం, సిబ్బంది కొరత తీవ్రంగా ఉండడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేసి పరిపాలనను బలోపేతం చేశామని తెలిపారు.

# యూనిఫాం వెనుక దాగి ఉన్న మానవత్వం

## - స్వీపర్ కు ఇల్లు నిర్మించి ఆదర్శంగా నిలిచిన పోలీస్ అధికారి...
## - విధుల్లో కఠినండ మనసులో మానవత్వం...
## - ప్రజల పోలీసుగా నిలుస్తున్న దేవరకద్ర ఎస్సై నాగన్న..

**దేవరకద్ర, జూన్ 11 ప్రజా విక్షణం**

దేవరకద్ర పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న నాగన్న, "ఫ్రెండ్లీ పోలీసింగ్" అనే భావనకు జీవంత రూపంగా నిలుస్తూ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నారు. ఎస్సై నాగన్న గురువారము ప్రజా విక్షణం విలేఖరికి తాను చేసిన ప్రజా సేవల గురించి వివరించారు. పోలీస్ అంటే కేవలం చట్టాన్ని అమలు చేసే అధికారి మాత్రమే కాకుండా, సమాజానికి అండగా నిలిచే బాధ్యత గల వ్యక్తి కూడా కావాలని ఆయన తన పనితీరుతో నిరూపిస్తున్నారు. విధుల్లో క్రమశిక్షణతో పాటు మానవత్వాన్ని కలగలిపి పనిచేస్తూ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు.ప్రస్తుత కాలంలో యువత పక్కదారి పట్టే పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో, నాగన్న ముందు చూపుతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చట్టాలపై స్పష్టత కల్పిస్తూ, పోలీస్ వ్యవస్థ పనితీరును వివరించడంతో పాటు తప్పు మార్గాల్లోకి వెళ్తే ఎదురయ్యే పరిణామాలను ఉదాహరణలతో తెలియజేస్తున్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో ఎలా ఎదగాలి, లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలి అనే అంశాలపై మోటివేషన్ ఇస్తూ యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నారు. ఆయన మాటలు, సూచనలు ఎంతోమందికి దిశానిర్దేశం చేస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దే దిశగా పనిచేస్తున్నాయి. అయితే నాగన్న సేవల్లో అత్యంత హృదయాన్ని హత్తుకునే విషయం

**పేదింటి వారికి ఆశ్రయం కల్పించిన ఘనత...**

గతంలో వనపర్తి జిల్లా పానగల్ మండలంలో ఎస్సైగా పనిచేసిన సమయంలో, అక్కడ పనిచేస్తున్న ఒక పేద స్వీపర్ కుటుంబం ఎదుర్కొంటున్న ఇబ్బందులను దగ్గరగా గమనించారు. రోజువారీ కష్టాలతో గడుపుతున్న ఆ కుటుంబానికి ఇల్లు అనే కల కూడా సాధ్యం కాకపోయిన సమయంలో, నాగన్న ముందుకు వచ్చి స్వయంగా ఇల్లు నిర్మించి ఇచ్చారు. ఇది కేవలం ఒక సహాయం మాత్రమే కాదు ఆ కుటుంబానికి భద్రత, గౌరవం, నూతన జీవితం ఇచ్చిన మహత్తర చర్యగా నిలిచింది. ఒక





పోలీస్ అధికారి తన అధికారాన్ని మానవత్వంతో మిళితం చేసి చేసిన ఈ సేవ స్థానికంగా విశేష ప్రశంసలు అందుకుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేసినప్పటికీ, వాటిని ప్రచారం చేసుకోవాలనే ఆసక్తి లేకుండా నిశ్శబ్దంగా సహాయం చేయడం నాగన్న ప్రత్యేకత. ఈ రోజుల్లో చిన్న సహాయం చేసినా ప్రచారం చేసుకునే పరిస్థితుల్లో, ఆయన మాత్రం చేసిన సేవ బయటకు తెలియకుండా జాగ్రత్త పడుతూ "సేవే తన ధర్మం" అని ఆచరణలో చూపిస్తున్నారు. ప్రజల సమస్యలను సానుభూతితో విని పరిష్కరించే ఆయన తీరు, అందరితో స్నేహపూర్వకంగా మెలగడం వల్ల ప్రజల్లో విశేష ఆదరణ పొందుతున్నారు. మొత్తానికి, విధుల్లో కఠినంతో పాటు హృదయంలో మానవత్వాన్ని నింపుకుని సమాజానికి అండగా నిలుస్తున్న ఎస్సై నాగన్న, నిజమైన అర్థంలో "ప్రజల పోలీస్"గా నిలుస్తూ పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నారు. ఎస్సై నాగన్న బదిలీపై వెళుతున్నందుకు దేవరకద్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.

# పలు వార్డులలో మునిసిపల్ కమీషనర్ పర్యటన

**బాపట్ల : జూన్ 11 (ప్రజా వీక్షణం)**

బాపట్ల మునిసిపల్ కమీషనర్ మామిళ్లపల్లి హాసిని గురువారం ఉదయం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు.గురువారం ఉదయం ఆకస్మికంగా కురిసిన వర్షం కారణంగా పాత బస్టాండ్ వద్ద నీరు నిల్వ ఉన్న డ్రైనేజీలను పరిశీలించారు.ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు చేపట్టి,బ్లాక్ అయిన డ్రైన్ లను వెంటనే బాగు చేయించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ సీ.హెచ్.కరుణ ను ఆదేశించారు.పట్టణంలో పారిశుధ్య నిర్వహణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని కమీషనర్ స్పష్టం చేశారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం కమీషనర్ సూర్యలంక రోడ్డులో ఉన్న అన్న క్యాంటిన్ ను సందర్శించి అక్కడ అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా రుచి చూశారు.ఆహార నాణ్యత పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఆమె,క్యాంటిన్ పరిసరాలను పరిశీలించారు.ప్రజలకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను నిరంతరం పాటించాలని సూచించారు.





# ప్రజా అవగాహనతోనే మలేరియా నిర్మూలన సాధ్యం

## - వైద్యురాలు జె. కల్పనరాణి






**టి. నరసాపురం:జూన్ 11(ప్రజా వీక్షణం)**

ప్రజల్లో సంపూర్ణ అవగాహన ఉన్నప్పుడే మలేరియా మహమ్మారిని పూర్తిగా నిర్మూలించగలమని టీ. నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ జె. కల్పనరాణి పిలుపునిచ్చారు. మలేరియా మాసోత్సవాల సందర్భంగా గురువారం టి. నరసాపురం పీహెచ్‌సీ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు.అంబేద్కర్ సెంటర్‌కు చేరుకున్న వైద్య ఆరోగ్య సిబ్బంది అక్కడ 'మానవహారం'గా ఏర్పడి మలేరియా వ్యతిరేక నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దోమల నివారణపై సిబ్బంది, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి, అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు.అనంతరం పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో చింతలపూడి మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎన్. ఎ. ప్రసాద్ మాట్లాడుతూ.. మలేరియా వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ సమావేశంలో అధికారులు సూచించిన ముఖ్యమైన జాగ్రత్తలు: మలేరియా వ్యాధి 'ఆడ అనాఫిలిస్' దోమ కాటు వల్ల సంభవిస్తుంది. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్య సిబ్బందిని సంప్రదించి, రక్త పరీక్షలు చేయించుకోవాలి. వైద్యుల సలహా మేరకు మందులు వాడితే సకాలంలో జ్వరాన్ని నయం చేయవచ్చు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. అనవసరమైన కంటైనర్లు, డబ్బాలను పారేయాలి.అలాగే ఫ్రిజ్ వెనుక భాగం, కూలర్లలోని నీటిని వారానికి ఒకసారి ఖాళీ చేసి శుభ్రపరుచుకుంటూ 'ఫ్రైడే – డ్రై డే' పాటించాలి. అంతేకాకుండా రాత్రి వేళల్లో దోమతెరలు వాడాలని, ఇంటి కిటికీలకు మెష్‌లు (జాలీలు) అమర్చుకోవాలని సూచించారు.ఈ అవగాహన కార్యక్రమంలో వైద్యాధికారి ఫణీంద్ర, పీహెచ్ఎన్ కోవడమ్మ, సబ్ యూనిట్ హెచ్.ఏ. కె. శ్రీనివాస్, ఎంఎల్హెచ్‌పీలు, ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవరకద్ర మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా నల్లమద్ది మాధవి యుగంధర్ రెడ్డి ఏకగ్రీవంగా నియామకం

**దేవరకద్ర జూన్ 11 ప్రజా వీక్షణం**




దేవరకద్ర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఆదేశానుసారం గురువారం దేవరకద్ర మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ గా 1వ వార్డు కౌన్సిలర్ నల్లమద్ది మాధవియుగంధర్ రెడ్డి ని మున్సిపాలిటీ మరియు మండల బీఆర్ఎస్ పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ పార్టీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు జెట్టి నరసింహా రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జెట్టి నరసింహారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ తరపున 1వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన మాధవి యుగంధర్ రెడ్డి, మున్సిపాలిటీలోని 1వ వార్డు సమస్యలతో పాటుగా బీఆర్ఎస్ పార్టీ తరపున మున్సిపాలిటీలోని ప్రజలందరి తరపున తన గళం గట్టిగా వినిపిస్తారని పార్టీ ఫ్లోర్ లీడర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ప్రజా సమస్యలపై పోరాటం చేస్తారని ఆశిస్తూ మాధవి యుగంధర్ రెడ్డి కి హృదయ పూర్వక శుభాభివందనాలు తెలిపారు.

# తాడేపల్లిగూడెం పట్టణంలో నిరంతరం క్రికెట్ టోర్నమెంట్ జరగాలి

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 11 (ప్రజా వీక్షణం)**

క్రికెట్ క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను కల్పించి తాడేపల్లిగూడెం పట్టణంలో క్రికెట్ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక నన్నయ యూనివర్సిటీ క్యాంపస్ ఎదురుగా ఉన్న క్రికెట్ స్టేడియంలో నిర్వహించిన వెంకటేశ్వర క్రికెట్ ఓపెన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ఐ.పి.ఎల్., ఏ.పి.ఎల్ స్థాయిలో తాడేపల్లిగూడెం పట్టణంలో క్రికెట్ అభివృద్ధి చెందాలని, ఈ లక్ష్యం నెరవేరటానికి దాతలు సహకరించాలని కోరారు. లోటస్ స్కూల్ తరపున తన వంతుగా రూ.లక్ష విరాళం ప్రకటించారు. నామమాత్రంగా కాకుండా ఏడాదికి 6 టోర్నమెంట్లు జరిగే విధంగా కృషి చేయాలన్నారు. నన్నయ క్యాంపస్ వద్ద క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేసి క్రీడాకారులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. ఈ టోర్నమెంట్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 40 టీంలు పాల్గొనటం అభినందనీయమని కొనియాడారు. తాడేపల్లిగూడెం క్రికెట్ హబ్ గా తయారు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకుడు బొలిశెట్టి రాజేష్, నీలపాల దినేష్ యాదవ్, కూటమి నాయకులు వాడపల్లి సుబ్బరాజు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.




# అల్లూరులో (ఎస్ ఐ ఆర్) సమగ్ర సవరణ వర్క్‌షాప్

## - తంగిరాల సౌమ్య పాల్గొని క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు, పోలింగ్ బూత్ కన్వీనర్లతో సమావేశం..

**అల్లూరు జూన్ 11: ( ప్రజా వీక్షణం )**

వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నాడు ప్రత్యేక సమగ్ర సవరణ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జిలు మరియు పోలింగ్ బూత్ కన్వీనర్లతో కలిసి ఎమ్మెల్యే సౌమ్య వర్క్‌షాప్‌లో పాల్గొని, ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి పేర్ల తొలగింపు, మారిన చిరునామాలు అప్‌డేట్ చేయడం వంటి ముఖ్య అంశాలపై వివరంగా చర్చించారు.ఎన్నికల సన్నాహకాలను మరింత బలోపేతం చేయడం కోసం అన్ని స్థాయిల్లో సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి అర్హులైన పౌరుడు తన ఓటు హక్కును సకాలంలో వినియోగించుకునేలా చూడడమే లక్ష్యమని ఎమ్మెల్యే సౌమ్య తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు, అధికారులు ఎమ్మెల్యే సూచనలను ఆచరణలో పెట్టడానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.




# చంద్రమోహన్ కు నియమకం పత్రం అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర జూన్ 11 ప్రజా వీక్షణం**

నియోజకవర్గ పరిధిలోని కొత్తకోట మండలంలో సి డి సి చైర్మన్ గా చంద్రమోహన్ కు శుభాకాంక్షలు తెలిపి గురువారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, నియామక పత్రాన్ని అందజేశారు.





ప్రజావీక్షణం
దినపత్రిక

# ప్రధానోపాధ్యాయులకు, సి సి హెచ్ వర్కర్లకు శిక్షణ కార్యక్రమం

దేవరకద్ర జూన్ 11 ప్రజా విక్షణం

ఈనెల 15న పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న సందర్భంగా మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్యాహ్న భోజన పథకం అమలు,పాటించాల్సిన నియమాలు గూర్చి గురువారం శిక్షణ కార్యక్రమం జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ దేవరకద్ర పాఠశాల నందు ఏర్పాటు చేయడం జరిగింది.మధ్యాహ్న భోజన కార్మికులు భోజనాన్ని వడ్డించే ముందు పూర్తి శుభ్రంగా చేతులు కడుకోవాలి.తలకు జి ఏ పి,చేతులకు గ్లోవ్స్, మరియు అఫ్రాన్ ధరించి భోజనం వడ్డించాలని . ఎంఈఓ బలరాం, సూచించారు . పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్న భోజన కార్మికులకు భోజనాన్ని వడ్డించడంలో తయారు చేయడంలో శుభ్రంగా ఉంచుకోవడం ఇద్దరి బాధ్యత అని సూచించారు. అందరం ఒక కుటుంబం గా ఉండి పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జడ్పిహెచ్ఎస్ గర్ల్స్ దేవరకద్ర జి హెచ్ ఎం నాగేంద్రమ్మ, సూచించారు. విద్యార్థులకు పౌష్టికాహారం ,వారానికి మూడు గుడ్లు , రాగి జావా మెనూ ప్రకారం అందించాలని , విద్యార్థులుఆరోగ్యంగా ఉంటేనే చదువుపై పూర్తి శ్రద్ధ కనబరుస్తారని ,పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని కోయిల్ సాగర్ జి హెచ్ ఎం రమేష్, సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్ హెడ్ మాస్టర్ రామలింగం సార్, బసవయ పల్లి హెడ్మాస్టర్ బద్రియా , గురకొండ హెడ్మాస్టర్ సోమనాథ్ , మరియు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.




# వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో ఎండ్యాల అభిషేక్ బాబు భేటీ

తాడేపల్లి, జూన్ 11:(ప్రజా వీక్షణం)

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శరవేగంగా రాజకీయ సమీక్షలు సాగుతున్నాయి. పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెండ్యాల అభిషేక్ బాబు గురువారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని ఈ భేటీలో అభిప్రాయపడ్డారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయిలో పార్టీని ఏ విధంగా సమాయత్తం చేయాలనే అంశంపై ప్రధానంగా చర్చించారు. కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.అలాగే క్యాడర్‌లో జోష్ పెంచేలా సూచనలుపార్టీని మరింత బలోపేతం చేయడానికి, గ్రామీణ స్థాయి నుంచి క్యాడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపడానికి అవసరమైన పలు కీలక సూచనలు, అభిప్రాయాలను అభిషేక్ బాబు పార్టీ అధినేత దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ శ్రేణులన్నీ ప్రజలకు మరింత చేరువ కావాలని, రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులంతా సమిష్టిగా శ్రమించాలని ఈ సమావేశంలో స్పష్టం చేశారు.



# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

దేవరకద్ర జూన్ 11 ప్రజా విక్షణం

అక్రమంగా ఇతర గ్రామాలకు తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లను అధికారులు పట్టుకున్న సంఘటన గురువారం మండల పరిధిలోని వెంకటయ్య పల్లి గ్రామ శివారులో జరిగింది. వెంకటాయపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఫిల్టర్ ఇసుకను అక్రమంగా ఇతర గ్రామాలకు తరలిస్తుండగా రెవిన్యూ అధికారులు పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఇసుక రవణాను పట్టుకున్న వారిలో ఆర్ ఐ శరత్ నాయక్, జిపిఓ, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వర రాకేష్ శారా బ్రైటి వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు





జంగారెడ్డిగూడెం, జూన్ 11:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఆలపాటి గంగాభవాని కళ్యాణ మండపంలో పసుమర్తి చిరం జీవి, పద్మావతి దంపతుల కుమారుడు వర రాకేష్, వధువు శారా బ్రైటిల వివాహ వేడుకల రిసెప్షన్ అత్యంత వైభవంగా జరిగింది.ఈ శుభకార్యానికి గోపాలపురం నియోజకవర్గ శాసన సభ్యులు (ఎమ్మెల్యే) మద్దిపాటి వెంకట రాజు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శీలం వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కళ్యాణ మండపానికి చేరుకున్న ఇరు నేతలకు వరుని కుటుంబ సభ్యులు, నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, శీలం వెంకటేశ్వరరావు కలిసి వేదికపై నూతన వధూవరులను ఆశీర్వదించి, పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వివాహ వేడుకలో ప్రముఖ నాయకులు కాల్నీడి రాంబాబు పాల్గొని నూతన దంపతులను దీవించారు. అలాగే టి.నరసాపురం మండల తెలుగు యువత అధ్యక్షులు కాల్నీడీ శ్రీనివాస్, ఏపిగుంట గ్రామ పంచాయతీ టీడీపీ అధ్యక్షులు సాధనాల బుసిబాబు ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా పాల్గొన్నారు.వీరితో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు బంధుమిత్రులు తరలివచ్చి వర రాకేష్, శారా బ్రైటి దంపతులకు తమ అభినందనలు అందజేశారు. ప్రముఖ నాయకుల రాకతో కళ్యాణ మండపమంతా రాజకీయ కోలాహలం సంతరించుకుంది.

# అక్రమ మట్టి తవ్వకాలతో రైతుల్లో ఆందోళన

బాపట్ల : జూన్ 11 (ప్రజా వీక్షణం)

బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండల పరిధిలోని నర్రావారిపాలెం గ్రామ పంచాయతీకి చెందిన మర్రికట్టవ గ్రామ శివారులో సర్వే నంబర్ 216లో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మట్టి తవ్వకాల కోసం డ్రైనేజ్ కాలువకు అడ్డు కట్ట వేయడంతో సముద్రపు ఉప్పునీరు సమీప వ్యవసాయ పొలాల్లోకి ప్రవహిస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు.దీంతో పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని,భూముల సారవంతత కూడా తగ్గిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు విమర్శిస్తున్నారు.పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని చెబుతున్నారు.ఇప్పటికైనా రెవెన్యూ,గనుల శాఖ,పంచాయతీ రాజ్ అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను నిలిపివేయడంతో పాటు డ్రైనేజ్ కాలువకు అడ్డుగా వేసిన కట్టను తొలగించి రైతుల పొలాలను రక్షించాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గ్రౌండ్ లెవెల్ పరిశీలన

పోలవరం జూన్ 11 (ప్రజా వీక్షణం )

ఏలూరు జిల్లా కలెక్టర్ మరియు ఏలూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు, జంగారెడ్డిగూడెం సబ్-డివిజన్ పోలీసు అధికారి సుస్మిత రామనాథన్, ఐపీఎస్ ఆధ్వర్యంలో ఈరోజు గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి పోలవరం ప్రాంతంలో విస్తృత స్థాయి గ్రౌండ్ లెవెల్ పరిశీలన నిర్వహించబడింది. పరిశీలనలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో ఆర్ & బి అధికారులు, ఇతర శాఖల అధికారులు, పోలవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జీలుగుమిల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కొయ్యలగూడెం ఎస్ఐ పోలవరం ఎస్ఐ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.రానున్న గోదావరి పుష్కరాలకు లక్షలాది మంది భక్తులు విచ్చేసే అవకాశం ఉన్నందున, వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా సురక్షితంగా పుష్కర స్నానాలు ఆచరించి తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా చేపట్టవలసిన చర్యలపై అధికారులు సమగ్రంగా చర్చించారు.పరిశీలనలో భాగంగా పుష్కర ఘాట్లు, ఘాట్లకు అనుసంధానమైన రహదారులు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నియంత్రణ, త్రాగునీటి సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర సేవలు, జనసమ్మర్ద నియంత్రణ చర్యలు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.పుష్కరాల సందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు.



# మారంపల్లిని ఆదర్శంగా తీసుకుందాం

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 11 (ప్రజా వీక్షణ)

గ్రామ అభివృద్ధికి మారంపల్లి గ్రామస్తులంతా ఏకతాటిపై నిలబడి ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ప్రశంసించారు. తాడేపల్లిగూడెం మండలం మారంపల్లి గ్రామంలో నూతన రహదారి నిర్మాణాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దశాబ్దాలుగా పరిష్కారం కాని మారంపల్లి గ్రామ ప్రధాన రహదారి సమస్య తన హయాంలో పరిష్కారం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రహదారి నిర్మాణానికి భూములిచ్చి సహకరించిన రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గ్రామ ప్రజలు ఏకతాటి పై నిలిచి రోడ్డు నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించడం గొప్ప విషయమని స్లాఘించారు.ఈ రోడ్డు నిర్మాణానికి తనవంతుగా రూ.10 లక్షలు విరాళం ఇచ్చానని ,క్షత్రియ సామాజిక వర్గం తరఫున రూ.10 లక్షలు ప్రకటించారని తెలిపారు.ఇదే స్ఫూర్తి తో రానున్న పంచాయతీ ఎన్నికను ఏకగ్రీవం చేసుకుని గ్రామ అభివృద్ధికి పాటు పడాలని సూచించారు. ముందుగా మోటార్ సైకిల్ పై రహదారి నిర్మాణాన్ని పరిశీలించారు .ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు అడపా ప్రసాద్, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.






# అన్ని బి.సి.కులాలకు సమన్యాయం జరగాలి

## - ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 11 (ప్రజా వీక్షణం)



ప్రస్తుతం అమలవుతున్న రిజర్వేషన్ విధానంలో బిసి కులాల్లో కొందరికే న్యాయం జరుగుతుందని, అన్ని కులాలకు న్యాయం జరిగేలా బీసీ డెడికేషన్ కమిషన్ కృషి చేయాలని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కార్యాలయంలో బీసీ డెడికేషన్ కమిషన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజాన్ మిశ్రా (విజయవాడ) అధ్యక్షతన గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి దశాబ్దాలు గడిచినా ఆయా వర్గాలకు చెందిన ప్రజలకు నిజంగా న్యాయం జరుగుతుందో లేదో ఆలోచించాలన్నారు. అన్ని కులాల్లోనూ పేద ప్రజలు ఉన్నారని, వారికి న్యాయం చేసే విధంగా ప్రభుత్వం ఆలోచించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల్లో కూడా ధనవంతులకే రిజర్వేషన్ ఫలాలు అందటం సరికాదని, ఈ అంశంపై డెడికేషన్ కమిషన్ సమగ్ర అధ్యయనం చేసి, అన్ని కులాలకు సమాన న్యాయం జరిగేలా ప్రభుత్వానికి నివేదికను అందించాలని వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు పాకా సత్యనారాయణ, బిసి డెడికేషన్ కమిషన్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, తహసిల్దార్ రాజరాజేశ్వరి, నాయకులు పుల్లా బాబి, పాలూరి వెంకటేశ్వరరావు, భోగి రెడ్డి ఆదిలక్ష్మి, గట్టెం సింధు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
12 శుక్రవారం, జూన్ 2026
5
www.prajaveekshanam.in

# నమ్మకానికి నిలువెత్తు రూపం.. రెండేళ్ల కూటమి ప్రగతి ప్రస్థానం!

- అభివృద్ధి - సంక్షేమంలో రికార్డుల విజయగాథ
- రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు.. 20 లక్షల ఉద్యోగాలే లక్ష్యం
- ప్రతి ఇంటా వెలుగులు నింపిన ప్రజా సంక్షేమ పథకాలు
- ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి వెల్లడి

**పోలవరం, జూన్ 11 (ప్రజా వీక్షణం):**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకుందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరిదొర కొనియాడారు. "రెండేళ్ల నమ్మకం" పేరుతో ప్రభుత్వం సాధించిన చారిత్రాత్మక విజయాలు ప్రజల్లో అపరిమితమైన విశ్వాసాన్ని, భరోసాను మరింత పెంచాయని ఆమె పేర్కొన్నారు. గురువారం పోలవరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి ప్రభుత్వ రెండేళ్ల ప్రగతి ప్రస్థానాన్ని ఆమె ఘనంగా వివరించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని జగదీశ్వరిదొర తెలిపారు. కూటమి ప్రభుత్వ సమర్థవంతమైన విధానాల వల్ల రాష్ట్రానికి ఏకంగా రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించగలిగామని చెప్పారు. దీని ద్వారా 20 లక్షలకు పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయని, ఇది నిరుద్యోగ యువత పాలిట ఒక గొప్ప వరమని ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కేవలం పారిశ్రామిక రంగానికే కాకుండా పేదల సంక్షేమానికి కూడా సమాన ప్రాధాన్యతనిస్తోందని ఆమె స్పష్టం చేశారు. నవరత్నాల తరహాలో కాకుండా పారదర్శకంగా అమలువుతున్న పథకాలతో ప్రతి ఇంటా వెలుగులు నిండుతున్నాయన్నారు.

అన్నదాత సుఖీభవ: రైతులకు పెట్టుబడి సాయంతో వెన్నుదన్ను.

ఎన్టీఆర్ భరోసా: సామాజిక పింఛన్ల ద్వారా వృద్ధులు, వికలాంగులకు కొండంత అండ.

తల్లికి వందనం మరియు దీపం 2.0: మహిళా సాధికారత, గృహిణుల భద్రతకు పెద్దపీట.

స్త్రీ శక్తి: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే అద్భుత కార్యక్రమం.

ఈ పథకాల ద్వారా మహిళలు, రైతులు, వృద్ధులు, పేద కుటుంబాలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుతోందని ఆమె వివరించారు.

డ్రగ్స్ రహిత రాష్ట్రమే ధ్యేయం..

రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకు, యువతను చెడు మార్గాల వైపు వెళ్లకుండా చూసేందుకు ప్రభుత్వం "డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్" లక్ష్యంగా అత్యంత కఠినమైన చర్యలు చేపడుతోందని జగదీశ్వరిదొర పేర్కొన్నారు. చట్టాన్ని పటిష్టంగా అమలు చేస్తూ, సుపరిపాలనకు అగ్రతాంబూలం ఇస్తున్నట్లు చెప్పారు.

స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే శ్వాసగా..




రాష్ట్ర పునర్నిర్మాణానికి, ఒక బలమైన ఆర్థిక పునాది వేయడానికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మరియు ఐటీ, యువజన సర్వీసుల శాఖ మంత్రి నారా లోకేష్ ల నాయకత్వంపై ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని కొనియాడారు. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి అంకితభావంతో పనిచేస్తున్న ఈ నాయకత్వానికి రాష్ట్ర ప్రజలంతా బ్రహ్మరథం పడుతూ, అభినందనలు తెలియజేస్తున్నారని కొవ్వాసు జగదీశ్వరిదొర ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# బుట్టాయిగూడెంలో ఈదురు గాలుల బీభత్సం రంగంలోకి దిగిన పోలీసులు!


- స్వయంగా పర్యవేక్షించి రహదారులను క్లియర్ చేసిన ఎస్సై పి. చెన్నారావు
- ట్రాఫిక్‌ను పునరుద్ధరించడంతో ఊపిరి పీల్చుకున్న ప్రయాణికులు

**పోలవరం, జూన్ 11 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాలలో బుధవారం రాత్రి కురిసిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షానికి జనజీవనం పూర్తిగా స్తంభించింది. గాలుల ధాటికి రహదారుల ఇరువైపులా ఉన్న భారీ వృక్షాలు, చెట్ల కొమ్మలు విరిగి రోడ్లపై పడటంతో రాత్రి వేళల్లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారుల దిగ్బంధంపై సమాచారం అందుకున్న బుట్టాయిగూడెం ఎస్సై పి. చెన్నారావు తన సిబ్బందితో కలిసి వెంటనే రంగంలోకి దిగారు. గురువారం ఉదయం చెట్లు విరిగిపడిన ప్రాంతాలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం జేసీబీ సాయంతో రోడ్డుపై అడ్డంగా పడి ఉన్న వృక్షాలను, కొమ్మలను



దగ్గరుండి తొలగించారు. యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేయించి, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. అదేవిధంగా, బూసరాజుపల్లి సత్యసాయిబాబా వాటర్ ట్యాంక్ సమీపంలో ఉన్న వంతెనపై వర్షపు నీరు భారీగా చేరి ప్రయాణానికి అవరోధంగా మారింది. దీన్ని



గమనించిన పోలీసులు తక్షణమే స్పందించారు. వంతెనపై నిలిచిన నీరు సులభంగా కిందకు వెళ్లేలా ప్రత్యామ్నాయ మార్గాలను ఏర్పాటు చేసి నీటిని మళ్లించారు. దీంతో వాహనదారులు సురక్షితంగా ప్రయాణించారు. పోలీసుల చొరవపై సర్వత్రా ప్రశంసలు విపత్కర సమయంలో తక్షణమే స్పందించి, శ్రమించి రోడ్లను క్లియర్ చేసిన బుట్టాయిగూడెం ఎస్సై చెన్నారావును, వారి సిబ్బందిని స్థానిక నేతలు జెట్టి. బీమశేఖర్, కృష్ణంరాజు, భీముడుతో పాటు స్థానిక ప్రజలు, వాహనదారులు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆపదలో అండగా నిలిచిన పోలీసుల సేవాతత్పరతపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి: పోలవరం ఎస్ఐ పి. అప్పారావు

- పాత నూతన గూడెంలో ఘనంగా పోలీసు అవగాహన సధస్సు

**పోలవరం, జూన్ 11 (ప్రజా వీక్షణం):**

యువత నాటు సారా, గంజాయి వంటి ప్రాణాంతక మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ తమ భవిష్యత్తును బంగారు బాటగా మలచుకోవాలని పోలవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. అప్పారావు పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, జంగారెడ్డిగూడెం డిఎస్పీ సుస్మిత రామనాథన్ సూచనలతో, పోలవరం సీఐ బి. కృష్ణ కుమార్ పర్యవేక్షణలో గురువారం పోలవరం గ్రామం పాత నూతన గూడెంలో ప్రజలకు, యువతకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అప్పారావు మాట్లాడుతూ.. మత్తు పదార్థాల అలవాటు వల్ల వ్యక్తిగత జీవితాలే కాకుండా, కుటుంబ వ్యవస్థలు సైతం రోడ్డున పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజానికి వెన్నెముక లాంటి యువత ఇటువంటి వ్యసనాలకు బానిసలై తమ విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. ఈ సదస్సులో భాగంగా ప్రజలకు నూతన క్రిమినల్ చట్టాలపై పోలీసులు సమగ్ర అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో మరియు నేరాల నియంత్రణకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సాంకేతిక వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా:ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే ఈ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలి. 1930 సైబర్ హెల్ప్‌లైన్: ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలకు గురైతే తక్షణమే ఈ నంబర్‌కు ఫిర్యాదు చేయాలి. పోర్టల్: పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను సులభంగా గుర్తించి, తిరిగి పొందేందుకు ఈ పోర్టల్ ఎంతగానో ఉపయోగపడుతుంది. వాహనాల రికవరీ: మిస్సింగ్ వాహనాల గుర్తింపు మరియు రికవరీ విధానాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించారు.

**రోడ్డు భద్రత.. ప్రాణ రక్షణ!**




రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్ఐ సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని స్పష్టం చేశారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ద్వారానే ప్రమాదాలను అరికట్టగలమని పేర్కొన్నారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఉక్కుపాదంగ్రామాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చట్టవ్యతిరేక పనులపై పోలీసులు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. "క్రికెట్ బెట్టింగ్‌లు, కోడిపందాలు, జూదం వంటి సామాజిక రుగ్మతలకు ఎవరైనా పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు." ఎస్ఐ పి. అప్పారావుప్రజలంతా చట్టాన్ని గౌరవిస్తూ, గ్రామాల్లో ప్రశాంత వాతావరణానికి పోలీసు శాఖకు సహకరించాలని ఆయన కోరారు. ఈ అవగాహన సదస్సులో స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో యువత, గ్రామ ప్రజలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమం పై పర్యవేక్షణ చేసిన ( జేసీ). ఇలక్కయి

**నందిగామ జూన్- 11 (ప్రజావిక్షణం న్యూస్)**

యన్టీఆర్ జిల్ల నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని కాకానినగర్ 13,14, వార్డ్ సచివాలయం లో గురువారం రోజున జాయింట్ కలెక్టర్ ఇలక్కియ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా యోగ సభ్యుల చేర్పులు, రిజిస్ట్రేషన్‌లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని, సత్వర పరిష్కారానికి సూచనలు చేశారు. యోగ గురువు గాడిపర్తి సీతారామారావు, సాయి శివాజీ తో మాట్లాడుతూ, యోగ కార్యక్రమానికి ప్రజలందరికీ సహకరించాలని, యోగాను ప్రతి ఒక్కరికీ చేరువ చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ .అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లోవరాజు, తహశీల్దార్ నూతక్కి సురేష్ బాబు, సచివాలయ అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు







# రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి బీఎల్ఏ ను నియమించాలి

**- తహసీల్దార్ ఎస్. కె.సలీమా**

**బాపట్ల : జూన్ 11 (ప్రజా వీక్షణం):**

రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి తప్పనిసరిగా ఒక బూత్ లెవల్ ఏజెంట్ ( బీఎల్ఏ ) ను నియమించాలని బాపట్ల తహసీల్దార్ ఎస్.కె.సలీమా సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ( సర్ ) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశం బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ...బీఎల్ఏలు బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ఓటరు నమోదు ప్రకియలో సహకరించాలని కోరారు. జూన్ 15 నుండి జూలై 14 వరకు జరిగే గృహ గణన కార్యక్రమంలో బీఎల్ఓలు ప్రతి ఇంటిని సందర్శించి ముందస్తుగా నింపిన ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని తెలిపారు. ఇంటికి తాళం వేసి ఉంటే మూడు సార్లు సందర్శించే అవకాశం కల్పించబడుతుందని చెప్పారు. ముసాయిదా ఓటరు జాబితా సెప్టెంబర్ 22న ప్రచురించబడుతుందని వివరించారు. ఈ సమావేశంలో బాపట్ల మునిసిపల్ కమీషనర్ మామిళ్లపల్లి హాసిని,బీఎల్ఓలు,బీఎల్ఏలు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఉప్పులూరి వారి వివాహ వేడుకలో జనసేన నేతల సందడి

**టి. నర్సాపురం, జూన్ 11: (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండల కేంద్రంలో జరిగిన ఉప్పులూరి వారి కుటుంబ వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ శుభకార్యానికి జనసేన పార్టీ ముఖ్య నాయకులు హాజరై సందడి చేశారు. మండల జనసేన నాయకులు సి.హెచ్. నవీన్, ప్రముఖ జనసేన నాయకులు కొరివి శేషారావు ఈ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్లి కుమార్తె, పెళ్లి కుమారులకు పుష్పగుచ్ఛాలు అందజేసి, వారి వైవాహిక జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జనసేన నేత సి.హెచ్. నవీన్ మాట్లాడుతూ, భారతీయ సంస్కృతిలో కుటుంబ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఉందన్నారు. నేటి యువత పెద్దలను గౌరవిస్తూ, బంధుత్వాలకు, మానవ సంబంధాలకు విలువ ఇస్తూ జీవితంలో ముందుకు సాగాలని ఆయన సూచించారు. రాజకీయాలకు అతీతంగా సాగిన ఈ వివాహ వేడుకలో జనసేన యూత్ లీడర్ పింగుల మధు, బంధంచర్ల జనసేన గ్రామ పార్టీ ప్రెసిడెంట్ ఉప్పులూరి సతీష్, వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జనసేన నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల ఆధ్వర్యంలో ఉచిత గ్యాస్ ఇస్త్రీ పెట్టెల పంపిణీ

బాపట్ల : జూన్ 11 (ప్రజా వీక్షణం)

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల ఆధ్వర్యంలో ఉచిత ఎల్పీజీ గ్యాస్ ఇస్త్రీ పెట్టెలను పంపిణీ చేశారు.గురువారం విజయలక్ష్మిపురంలోని రోటరీ కళ్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హులైన పేదలకు ఇస్త్రీ పెట్టెలను అందజేశారు.ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ.....సమాజ సేవలో రోటరీ ఎల్లప్పుడూ ముందుంటుందని చెప్పారు.షార్ ప్రాజెక్టు,రోటరీ క్లబ్ అఫ్ జూబ్లీహిల్స్,రోటరీ క్లబ్ అఫ్ తెనాలి వైకుంఠపురం ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.స్వయం ఉపాధిని ప్రోత్సహించడం ద్వారా పేద కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడాలనే ఉద్దేశంతో గ్యాస్ ఇస్త్రీ పెట్టెలను అందజేస్తున్నామని పేర్కొన్నారు.ఎల్పీజీ గ్యాస్ ఇస్త్రీ పెట్టెల వినియోగం వల్ల విద్యుత్ పై ఆధారపడాల్సిన అవసరం ఉండదని,సమయం ఆదా కావడంతో పాటు శ్రమ తగ్గుతుందని తెలిపారు.కాలుష్య రహితంగా పనిచేసే ఈ పరికరాలు పర్యావరణ పరిరక్షణకు దోహదపడడంతో పాటు లబ్ధిదారుల ఆదాయాన్ని పెంచేందుకు ఉపయోగపడతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల కార్యదర్శి కొత్త ఆంజనేయ వరప్రసాద్,సభ్యులు ఈ.హరిబాబు,బూర్లే రామసుబ్బారావు,ఎస్.రమేష్ బాబు,సర్వీస్ ప్రాజెక్టు డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# బోథ్ గడ్డపై తెలంగాణ రక్షణ సేన జెండా ఎగరడం ఖాయం

## - మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

ఆదిలాబాద్ జిల్లా జూన్ 11 (ప్రజా వీక్షణ)

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజక వర్గంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ వేగంగా బలోపేతం అవుతోందని, రాబోయే ఎన్నికల్లో బోథ్ గడ్డపై తెలంగాణ రక్షణ సేన జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ధీమా వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ పార్టీ ప్రధాన అజెండా అని, గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు పార్టీకి విశేష ఆదరణ లభిస్తోందని ఆయన తెలిపారు.బోథ్ నియోజకవర్గం లోని పలు గ్రామాల్లో ఇటీవల నిర్వహించిన సమావేశాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని పేర్కొన్న బాపురావు, యువత, రైతులు, మహిళలు, గిరిజనులు తెలంగాణ రక్షణ సేన వైపు ఆకర్షితులవుతున్నారని చెప్పారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా తెలంగాణ రక్షణ సేన ఎదుగుతోందని ఆయన అభిప్రాయ పడ్డారు.ఇటీవల పలువురు ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, యువ నాయకులు మరియు వివిధ వర్గాలకు చెందిన ప్రజలు తెలంగాణ రక్షణ సేనలో చేరడం పార్టీకి మరింత బలం చేకూర్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రజల్లో మార్పు కోరుకునే ఆలోచన పెరుగుతోందని, అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేసే నాయకత్వాన్ని ప్రజలు ఆశిస్తున్నారని తెలిపారు.రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న పంట సమస్యలు, నిరుద్యోగ యువత ఎదురుచూస్తున్న ఉద్యోగ అవకాశాల కొరత, గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి లోపాలు, బడుగు బలహీన వర్గాల ఆర్థిక ఇబ్బందులు వంటి అనేక సమస్యలపై తెలంగాణ రక్షణ సేన నిరంతరం పోరాటం చేస్తోందని బాపురావు అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఉద్యమాలు, ధర్నాలు, వినతిపత్రాల కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.బోథ్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని, తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం, సాగునీరు, యువత ఉపాధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు తీసుకురావడం, రైతులకు సాగు సౌకర్యాలు కల్పించడం, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు సృష్టించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.ప్రజల ఆశీర్వాదంతో మళ్లీ రాజకీయంగా బలంగా నిలబడతామని, ప్రతి గ్రామంలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తామని బాపురావు స్పష్టం చేశారు. గ్రామ స్థాయి కమిటీల



ఏర్పాటు, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, యువజన మరియు మహిళా విభాగాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని చెప్పారు.రాబోయే రోజుల్లో బోథ్ నియోజకవర్గ వ్యాప్తంగా భారీ బహిరంగ సభలు, కార్యకర్తల సమావేశాలు, ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిస్తూ, ప్రజల మధ్య నిరంతరం ఉండాలని, గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం పోరాడాలని సూచించారు. తెలంగాణ రక్షణ సేన సిద్ధాంతాలు, లక్ష్యాలను ప్రతి ఇంటికి చేరవేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. బోథ్ నియోజకవర్గ ప్రజల మద్దతు,



ఆశీర్వాదాలు తమకు అండగా ఉన్నాయని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తామని బాపురావు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రజల తీర్పు తెలంగాణ రక్షణ సేనకు అనుకూలంగా ఉంటుందని, బోథ్ గడ్డపై తెలంగాణ రక్షణ సేన జెండా ఎగరడం ఖాయమని ఆయన మరోసారి ధీమా వ్యక్తం చేశారు. "ప్రజల విశ్వాసమే మా బలం. ప్రజల కోసం పోరాడే రాజకీయ శక్తిగా తెలంగాణ రక్షణ సేన ముందుకు సాగుతోంది. బోథ్ గడ్డపై తెలంగాణ రక్షణ సేన జెండా ఎగరడం ఖాయం" అని మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు పేర్కొన్నారు.

# పారిశుధ్య సిబ్బందికి ఉచిత కంటి వైద్య శిబిరం

- పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది పాత్ర ఎంతో కీలకం
- పారిశుధ్య సిబ్బంది కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
- పురపాలక సంఘ కమిషనర్ ఏసుబాబు

తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 11 (ప్రజా వీక్షణం)

పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, రోడ్లపై, చెత్త సేకరణలో విధులు నిర్వర్తించే పారిశుధ్య సిబ్బంది కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పురపాలక సంఘ కమీషనర్ ఎం.ఏసుబాబు సూచించారు.తాడేపల్లిగూడెం పురపాలక సంఘం ఆధ్వర్యంలో కమిషనర్ ఏసుబాబు ఆదేశాల మేరకు పారిశుధ్య సిబ్బందికి, పబ్లిక్ హెల్త్ వర్కర్లకు స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని కమిషనర్ ఏసుబాబు ప్రారంభించగా, డాక్టర్ అగర్వాల్ కంటి ఆసుపత్రి వైద్య బృందం కంటి సమస్యలపై సిబ్బందికి అవగాహన కల్పించడంతో పాటు కంటి చూపు పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచిత మందులు, కళ్లద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఏసుబాబు మాట్లాడుతూ పట్టణ ప్రజానీకం ఆరోగ్యంగా ఉండడానికి పారిశుధ్య సిబ్బంది అందిస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవని ప్రశంసించారు. పారిశుధ్య సిబ్బంది సంక్షేమం కోసం నిర్వహిస్తున్న కంటి వైద్య శిభిరంతో వారికి ఎంతో మేలు జరుగుతుందని, ఇటువంటి వైద్య శిబిరాలను భవిష్యత్తులో కూడా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఈ శిబిరానికి 100 మందికి పైగా పారిశుధ్య సిబ్బంది హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం మేనేజర్ రవి సుధాకర్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# నందిగామ రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో ఘనంగా 'యోగాంధ్ర-2026'

## - ప్రతిరోజు యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం: ఆర్డీఓ అనిల్

## - యోగా గురువు గాడిపర్తి సీతారామారావు ఆధ్వర్యంలో శిక్షణ







నందిగామ, జూన్ 11 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారుల ఆధ్వర్యంలో స్థానిక రెవిన్యూ కార్యాలయంలో 'యోగాంధ్ర 2026' కార్యక్రమాన్ని గురువారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ప్రముఖ యోగా గురువు గాడిపర్తి సీతారామారావు రెవిన్యూ అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక యోగాసనాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అధికారులు అందరూ కలిసి 'యోగాంధ్ర 2026' గోడ పత్రికను (బ్యానర్) ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నందిగామ రెవిన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) అనిల్ మాట్లాడుతూ.. నిరంతరం పని ఒత్తిడిలో ఉండే రెవిన్యూ సిబ్బందికి యోగా ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకోవాలని, దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక విశ్రాంతి లభించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. విధుల్లో చురుకుదనం నందిగామ మండల తహశీల్దార్ సురేష్ బాబు, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ కొప్పుల కృష్ణమోహన్ మాట్లాడుతూ.. ప్రస్తుత యాంత్రిక జీవనంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి యోగా ఒక అద్భుతమైన సాధనమన్నారు. నిత్యం యోగా సాధన చేయడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా, విధుల్లో మరింత చురుగ్గా పాల్గొనవచ్చని తెలిపారు. యోగా గురువు సీతారామారావు పలువురు అధికారుల చేత ప్రాణాయామం, వివిధ ఆసనాలు వేయించి వాటి విశిష్టతను వివరించారు.ఈ కార్యక్రమంలో నందిగామ రెవిన్యూ డివిజనల్ కార్యాలయ అధికారులు, మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు మరియు ఇతర రెవిన్యూ అనుబంధ విభాగాల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని యోగా సాధన చేశారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

హైదరాబాద్,జూన్11 (ప్రజా వీక్షణం)

తెలంగాణ ఇంటర్ బోర్డు.. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలపై విద్యార్థులకు కీలక అప్‌డేట్ ఇచ్చింది. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఇంటర్ మొదటి, రెండో సంవత్సర అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను విడుదల చేసింది. జనరల్, ఒకేషనల్ కోర్సుల విద్యార్థుల మార్కుల మెమోలను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు పేర్కొంది. విద్యార్థులు తమ ఫలితాలను బోర్డు అధికారిక వెబ్‌సైట్ల ద్వారా చెక్ చేసుకోవచ్చు. మే 13 నుంచి 21 వరకు నిర్వహించిన సప్లిమెంటరీ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా 889 పరీక్షా కేంద్రాలలో 3,98,459 మంది విద్యార్థులు హాజరయ్యారు. 17 స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాలలో జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తిచేసిన బోర్డు.. సకాలంలో ఫలితాలను ప్రకటించింది.

# జంగారెడ్డిగూడెంలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

## - ముగ్గురు అరెస్ట్, రూ. 62,600 స్వాధీనం

జంగారెడ్డిగూడెం, జూన్ 11:(ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడిలో ముగ్గురు నిర్వాహకులను అరెస్ట్ చేయగా, మరో నలుగురు పరారయ్యారు. వారి నుంచి భారీగా నగదు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం... ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణ పరిధిలోని మార్కండేయపురం కాలనీ శివారున ఉన్న ఒక పామాయిల్ తోటలో కొంతమంది వ్యక్తులు రహస్యంగా పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. దీనిపై స్పందించిన పోలీసులు గురువారం ఆకస్మికంగా దాడి చేశారు. పోలీసుల వాహనాలను చూసి నలుగురు వ్యక్తులు ఘటనా స్థలం నుండి చాకచక్యంగా తప్పించుకోగా, మిగిలిన ముగ్గురిని పోలీసులు చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు.అరెస్ట్ చేసిన నిందితుల వద్ద నుండి పోలీసులు రూ. 62,600 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు అలాగే రెండు మోటార్ సైకిళ్లు మూడు సెల్‌ఫోన్లు, పేకాట ముక్కలు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారైనా సరే కఠిన చర్యలు తప్పవు. జూదం, పేకాట వంటి వ్యసనాలతో కుటుంబాలను రోడ్డున పడేయకండి అంటూ ఎన్. వీరప్రసాద్, ఎస్ఐ తెలిపారు. అంతేకాకుండా నలుగురి కోసం



ముమ్మర గాలింపు పట్టుబడిన నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎన్. వీరప్రసాద్ తెలిపారు. దాడి సమయంలో తప్పించుకుని పరారైన నలుగురు వ్యక్తుల కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. తమ పరిధిలో ఇలాంటి అసాంఘిక, చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చట్టాల కింద చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## ప్రజలతో మమేకమైతే విజయాలు తప్పనిసరిగా వరిస్తాయి

### - జనాల్లోకి వెళ్లేనే తగిన గుర్తింపు

### - తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి)







**తాడేపల్లిగూడెం ప్రతినిది జూన్ 11 (ప్రజా వీక్షణం)**

ప్రజలతో మమేకమైతే విజయాలు తప్పనిసరిగా వరిస్తాయని తెదేపా నియోజకవర్గ ఇంచార్జ్, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పెంటపాడు మండలం సమావేశంతోపాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పెంటపాడు మండల అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు , పట్టణ అధ్యక్షులు పట్నాల రాంపండు ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ముఖ్య అతిధి వలవల మల్లికార్జునరావు (బాబ్జి) మాట్లాడుతూ ఓటర్ జాబితాలో చేస్తున్నటువంటి మార్పులు, చేర్పులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జనాల్లోకి వెళ్ళేవారికి గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుందని సూచించారు. నాయకులు సహకారంతో తాను నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి మూడుసార్లు తిరుగానని చెప్పారు. పింఛన్ అనేది ఒక అస్త్రమని తెలిపారు. నాయకులు లబ్ధిదారులను నేరుగా కలిసి వారి సమస్యలను తెలుసుకోవటంతోపాటు పింఛన్ సొమ్ములు అందజేస్తే ప్రజల విశ్వాసాన్ని పొందవచ్చున్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రజల విశ్వాసాన్ని దక్కించుకోవటంతో నూటికి 60 శాతం మంది మళ్లీ ఆయనే ముఖ్య మంత్రి కావాలని కోరుకుంటున్నారనే వాస్తవాన్ని గ్రహించాలన్నారు. ఎంతో మంది నాయకులకు సరైన పదవి రాలేదనే బాధ అందరిలోను ఉందన్నారు. గ్రామాల్లో ఏమైనా చిన్న చిన్న బేధాభిప్రాయాలుంటే వాటిని సరి చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని వివరించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకుల పుట్టినరోజు వేడుకలు వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ సబ్నివిసు కృష్ణమోహన్, వార్డు ప్రెసిడెంట్ కిలాడీ సాయి పుట్టినరోజు వేడుకలను స్థానిక తెదేపా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. బాబ్జి కేక్ కత్తిరించి నాయకులకు తినిపించారు. ముందుగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెల శ్రీధర్, ఆకాశపు స్వామి, పట్నాల రాంపండు, ముప్పిడి రమేష్, గురుజు సూరిబాబు, ఎస్.కె.బాజీ తదితరులు పాల్గొన్నారు.


## నిబంధనలకు విరుద్ధంగా బోటు ప్రయాణం: చర్యలు తీసుకోండి

### - ఎమ్మార్వో, ఎంపీడీవోలకు కొక్కెరపాటి రవీంద్ర ఫిర్యాదు

### - నిబంధనలు అతిక్రమిస్తే లైసెన్స్ రద్దు చేయాలి

### - పట్టించుకోకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిక





**వేలేరుపాడు, జూన్ 11: (ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా కూనవరం - రుద్రంకోట గ్రామ పంచాయతీల మధ్య నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పడవ రేవు నిర్వహణపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త కొక్కెరపాటి రవీంద్ర డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన గురువారం వేలేరుపాడు మండల రెవెన్యూ అధికారి మండల పరిషత్ అభివృద్ధి అధికారి లకు రాతపూర్వకంగా ఫిర్యాదు సమర్పించారు. ఈ సందర్భంగా కొక్కెరపాటి రవీంద్ర మాట్లాడుతూ.. గత ఏప్రిల్ 10వ తేదీన ప్రభుత్వ అధికారులు నిర్వహించిన వేలం పాటలో బోటు నిర్వహణకు సంబంధించి స్పష్టమైన నిబంధనలు విధించారని గుర్తుచేశారు. ఎవరైనా రూల్స్ అతిక్రమిస్తే తక్షణమే పడవ పాటను రద్దు చేసి, చర్యలు తీసుకుంటామని అధికారులు అప్పట్లో హామీ ఇచ్చారని పేర్కొన్నారు. వేలం పాట దక్కించుకున్న బినామీదారుడు నిబంధనలను తుంగలో తొక్కి పడవ నడుపుతున్నారు. ప్రయాణికుల నుంచి ఇష్టారాజ్యంగా అధిక ఛార్జీలు వసూలు చేయడమే కాకుండా, పడవకు కనీస లైసెన్స్ గానీ, బోటు నడిపే డ్రైవర్లకు ఎలాంటి అర్హత పత్రాలు గానీ లేవు. అర్హత లేని బోట్లను తిప్పుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని కొక్కెరపాటి రవీంద్ర మండిపడ్డారు. పాట నిర్వహించిన రోజు నుండి నేటి వరకు ఇన్ని అక్రమాలు జరుగుతున్నా అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. ఈ సమస్యపై స్థానిక అధికారులు స్పందించని పక్షంలో, తదుపరి చర్యల కోసం జిల్లా కలెక్టర్ దృష్టికి కుడా తీసుకువెళతామని రవీంద్ర హెచ్చరించారు.

## శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో భక్తిశ్రద్ధలతో అన్నదానం



**పోలవరం, జూన్ 11 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లా పోలవరం గ్రామంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ ప్రాంగణంలో గురువారం అన్నసమారాధన కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన ప్రముఖులు దూసనపూడి పుష్పావతి కుమారుడు పోశిబాబు, ఆయన సతీమణి సత్యసాయి దంపతులు ఇటీవల తమ కాశీ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని సురక్షితంగా గ్రామానికి చేరుకున్నారు. ఈ సంతోషకరమైన సందర్భాన్ని పురస్కరించుకుని వారు బాబా ఆలయంలో ఈ విశేష అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తరలివచ్చిన భక్తులు.. ఆధ్యాత్మిక శోభ ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రారంభమైన అన్నసమారాధన కార్యక్రమానికి పోలవరం గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ ప్రాంగణమంతా భక్తుల రాకతో, బాబా నామస్మరణతో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. విచ్చేసిన భక్తులందరికీ దంపతులు స్వయంగా తీర్థప్రసాదాలను, అన్నప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు, భక్తులు మాట్లాడుతూ.. ఎంతో పవిత్రమైన కాశీ యాత్రను పూర్తి చేసుకుని, తిరిగి రాగానే ఇలా తోటి భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్య కార్యమని కొనియాడారు. "శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీ దత్తాత్రేయ స్వామి మరియు శ్రీ షిరిడి సాయిబాబా వారి కరుణా కటాక్షాలు పోశిబాబు, సత్యసాయి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని, వారికి ఆయురారోగ్య అష్టైశ్వర్యాలు సిద్ధించాలని" భక్తులు ఆకాంక్షించారు. ఈ అన్నదాన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, క్రమశిక్షణతో సాగి విజయవంతం కావడంతో ఆలయ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## సంక్షోభంలో తృణమూల్ కాంగ్రెస్

### రాజ్యసభకు ఎంపి రాజీనామా ప్రకటన

### పార్టీని వీడిన ప్రకాశ్ చిక్ బరైక్

**కోల్‌కతా,జూన్11 (ప్రజా వీక్షణం)**

తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. సీనియర్ నేతలు పార్టీని వీడుతున్నారు. రాజీనామాల పరంపర కొనసాగుతోంది. మూడు రోజుల క్రితం సీనియర్ నేత సుఖేందు శేఖర్ రాయ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. నిన్న మరో ఎంపీ సుష్మితా దేవ్ తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె బీజేపీలో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. గురువారం ప్రకాశ్ చిక్ బరైక్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు.ప్రకాశ్ రాజీనామాతో రాజ్యసభలో టీఎంసీ ఎంపీల బలం 10కి పడిపోయింది. అయితే, ఇది ఆరంభం మాత్రమేనని, వచ్చే వారం మరి కొంతమంది ఎంపీలు కూడా రాజీనామా చేసే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మమతా బెనర్జీకి నమ్మిన బంటుగా ఉన్న సుఖేందు శేఖర్ రాయ్ పార్టీని వీడటంతో సంక్షోభం మొదలైంది. టీఎంసీకి చెందిన 19 మంది ఎంపీలు తిరుగుబాటు చేసి వేరుకుంపటి పెట్టుకున్నారు. ఈ బృందానికి టీఎంసీ సీనియర్ ఎంపీ కాకోలీ ఘోష్ నేతృత్వం వహిస్తున్నారు.దీదీకి అత్యంత విధేయంగా ఉన్న శత్రుఘ్న సిన్హా, యూసుఫ్ పఠాన్, సయాని ఘోష్ కూడా తిరుగుబాటు బృందంతో చేతులు కలిపారు. దాదాపు 64 మంది ఎమ్మెల్యేలు రెబల్స్‌గా మారారు. సంక్షోభం కారణంగా మమతా బెనర్జీ దిక్కుతోచని స్థితిలో పడిపోయారు. తీవ్ర సంక్షోభం నేపథ్యంలో టీఎంసీ పార్టీని జాతీయ కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు సోనియాగాంధీ ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనపై స్పందించేందుకు కొంత సమయం కావాలని టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ కోరినట్టు సమాచారం.

## కామారెడ్డి జిల్లాలో మిస్సింగ్ కలకలం

### తల్లీ ముగ్గురు బిడ్డల అదశ్యం

### గాలింపు చేపట్టిన పోలీస్ బృందాలు

**కామారెడ్డి,జూన్11 (ప్రజా వీక్షణం)**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అదృశ్యమవడం తీవ్ర కలకలం రేపుతోంది. గాంధీనగర్‌లో తల్లితో పాటు ముగ్గురు పిల్లలు కనిపించకుండా పోయారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు.. తల్లి లయ(31), కొడుకు శివ(13), ఇద్దరు కుమార్తెలు బిందు(16), దివిజ(08) ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. రెండు రోజుల క్రితం బయటకు వెళ్లిన నలుగురు ఇంటికి తిరిగి రాలేదు. వారి కోసం వెతికినా ఆచూకీ లేకపోవడంతో కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్‌లో బంధువులు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. సీసీటీవీ ఫుటేజీలు, ఫోన్ కాల్స్ వివరాలు పరిశీలిస్తున్నారు. నలుగురు ఒకేసారి అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. వీరి మిస్సింగ్‌కు కుటుంబకలహాలే కారణమని తెలుస్తోంది. గాంధీనగర్‌కు చెందిన లయ అనే మహిళకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. పె÷–ళ్లైనప్పటి నుంచి భార్యాభర్తల మధ్య వివాదాలు ఉన్నప్పటికీ ఈ మధ్య కాలంలో మరింత తీవ్రమైనట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ఇరు కుటుంబాల సభ్యులు పంచాయితీ నిర్వహించి.. ఇరువురూ కలిసుండేలా ఒప్పించారు. ఇందులో భాగంగా భార్యాభర్తలు, పిల్లలతో కలిసి గాంధీనగర్‌లో ఉంటున్నారు. మళ్లీ గొడవలు మొదటికి రావడంతో మనస్థాపం చెందిన లయ తన ముగ్గురు పిల్లలను తీసుకుని ఇంట్లో నుంచి బయటకు వెళ్లినట్లు తెలుస్తోంది. రెండు రోజుల క్రితం పిల్లలను తీసుకుని బయటకు వెళ్లిన లయ తిరిగి రాకపోవడంతో.. భర్త, బంధువులు కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## సిబిఎస్ఇ ఆన్ స్క్రీనింగ్ లోపాలు

### బయటపెట్టిన 19 ఏళ్ల కుర్రాడు

### ఏకంగా కాన్పూర్ ఐఐటిలో జాబ్

**కాన్పూర్,జూన్11 (ప్రజా వీక్షణం)**

సీబీఎస్ఈ ఈ ఏడాది కొత్తగా ప్రవేశపెట్టిన ఆన్-స్క్రీన్ మార్కింగ్ మూల్యాంకన ప్రక్రియలో లోపాలపై దేశవ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ లోపాలను బయటపెట్టిన యువతలో 19 ఏళ్ల నిసర్గ అధికారి కూడా ఒకరు. తాజాగా అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. తమ సైబర్ డిఫెన్స్ రీసెర్చ్ సెంటర్ నిసర్గ అధికారిని ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్, థ్రెట్ ఇంటెలిజెన్స్ ఇంజినీర్‌గా నియమిస్తున్నట్లు ఐఐటీ కాన్పూర్ వెల్లడించింది. దీనిపై ఈ విద్యాసంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ మహీంద్ర అగర్వాల్ మాట్లాడుతూ.. 'నిసర్గ అధికారి ఎంతో నైపుణ్యం ఉన్న యువ ఇంజినీర్. అతడికి చిన్న వయసులోనే అద్భుతమైన సాంకేతిక సామర్థ్యాలున్నాయి. ఈ నియామకంతో సైబర్ సెక్యూరిటీ రంగంలో అతడికి మరిన్ని అవకాశాలు లభిస్తాయి. దీంతోపాటు మా విభాగం కూడా బలోపేతం అవుతుందని భావిస్తున్నాం. గతంలోనూ మా సైబర్ విభాగంలో ఇలా యువ ఇంజినీర్లను నియమించుకున్నాం అని వెల్లడించారు. కాంట్రాక్టు విధానంలో అతడిని ఐఐటీ కాన్పూర్ నియమించుకున్నట్లు యాజమాన్యం తెలిపింది. అయితే, అతడి వేతనం, ఇతర వివరాలను విద్యాసంస్థ వెల్లడించలేదు.నిసర్గ అధికారి ఈ ఏడాదే 12వ తరగతి పూర్తిచేశాడు. అతడి కుటుంబంలో ఎవరూ సైబర్ సెక్యూరిటీ రంగంలో లేరు. తల్లిదండ్రులిద్దరూ ఫైనాన్స్ రంగంలో పనిచేస్తున్నారు. కోడింగ్ మీదున్న ఆసక్తితో ఆరేళ్ల వయసు నుంచే దాన్ని నేర్చుకోవడం మొదలుపెట్టాడు. ఆరోతరగతికి వచ్చాక.. సైబర్ సెక్యూరిటీపై దృష్టిపెట్టాడు. 'క్యాప్చర్ ది ఫ్లాగ్' వంటి హ్యాకింగ్ పోటీల్లో పాల్గొని పలు బహుమతులు గెలుచుకున్నాడు. ఇటీవల సీబీఎస్ఈలోని ఆన్ స్క్రీన్ మార్కింగ్ పోర్టల్‌లో లోపాలను గుర్తించిన నిసర్గ.. ఆ విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి చెందిన సైబర్ సెక్యూరిటీ విభాగం సెర్ట్-ఇన్ దృష్టికి తీసుకెళ్లాడు. దీంతో అతడి పేరు జాతీయ మీడియాలో మార్మోగింది. తాజా నియామకంపై నిసర్గ మాట్లాడుతూ.. 'ఫుల్‌టైమ్ సైబర్ సెక్యూరిటీ విభాగంలో పనిచేయడం ఆనందంగా ఉంది. అయితే, వేతనం నేను అనుకున్న దానికంటే తక్కువగానే ఉందని పేర్కొన్నాడు.

GENERAL NEWS

12 శుక్రవారం, జూన్ 2026

8

www.prajaveekshanam.in

ప్రజావీక్షణం
దినపత్రిక

# జగన్, షర్మిల శవ రాజకీయాలు మానుకోవాలి

## - బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ విమర్శలు

విజయవాడ,జూన్11 (ప్రజా వీక్షణం)

జగన్, షర్మిల శవ రాజకీయాలు మానుకోవాలని బీజేపీ ఏపీ చీఫ్ పీవీఎన్ మాధవ్ ధ్వజమెత్తారు. విజయవాడలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు విస్తృతమైన కార్యాచరణను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. తిరుపతి వేదికగా జరగబోయే భారీ ఎన్డీఏ సభలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, బీజేపీ అగ్రనేతలు పాల్గొని కూటమి భవిష్యత్తు ప్రణాళికను వివరించనున్నారని తెలిపారు. 12 ఏళ్ల మోదీ పాలనలో దేశం సాధించిన ప్రగతిని, ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని ప్రతి ఇంటికీ తీసుకెళ్తామని, 2047 నాటికి 'వికసిత్ భారత్, వికసిత్ ఏపీ' లక్ష్యంగా తాము ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. ఇటీవల విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ఐరన్ ఓర్ ప్రమాదంలో కార్మికులు మరణించడం అత్యంత బాధాకరమని పీవీఎన్ మాధవ్ అన్నారు. జగన్ అక్కడకు వెళ్లి మొసలి కన్నీరు కారుస్తున్నారని మండిపడ్డారు. శవాలను అడ్డం పెట్టుకుని జగన్ రాజకీయం చేయడం మానుకోవాలని హితవుపలికారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్‌కు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి, అది ప్రైవేటు పరం కాకుండా ఆపింది తామేనని స్పష్టం చేశారు. 'స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటు పరం కాకుండా నేనే చేశాను అని జగన్ ఎలా చెప్పుకుంటారు?' అని ప్రశ్నించారు.



# పరాకాష్టకు బిజెపి నీచ రాజకీయాలు

## ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలు: జగ్గారెడ్డి

హైదరాబాద్,జూన్11 (ప్రజా వీక్షణం)

దేశంలో బీజేపీ నీచ రాజకీయం పరాకాష్టకు చేరిందని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి అన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్యాన్ని నిలువునా ఖూనీ చేస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. గడిచిన 12 ఏళ్లుగా అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం.. విలువలను వదిలేసి, తీవ్ర దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణేలి దీనికి తాజా ఉదాహరణ అని అన్నారు. ఈ అప్రజాస్వామిక చర్యలను దేశ ప్రజలు గమనిస్తూనే ఉన్నారని... బీజేపీ చేస్తున్న ఈ అన్యాయపు రాజకీయాలకు కాలమే సమాధానం చెబుతుందన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను అత్యంత అన్యాయంగా, నిబంధనలకు విరుద్ధంగా తిరస్కరించారని ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లో ఉన్న అసెంబ్లీ సంఖ్యాబలం ప్రకారం.. బీజేపీకి దక్కేది కేవలం రెండు రాజ్యసభ సీట్లు మాత్రమేనని.. కానీ.. ఎలాగైనా సరే కాంగ్రెస్‌కు దక్కాల్సిన రాజ్యసభ సీటును లాక్కోవాలనే కుట్రతోనే.. కావాలని మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను తిరస్కరించారని అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో గెలవలేక, ఇలాంటి దొడ్డిదారి రాజకీయాలతో ప్రతిపక్షాలను అణచివేయాలని చూస్తున్నారని మండిపడ్డారు జగ్గారెడ్డి. మధ్యప్రదేశ్ రాజ్యసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ ను రిటర్నింగ్ ఆఫీసర్ తిరస్కరించిన సంగతి తెలిసిందే. మీనాక్షి నామినేషన్ తిరస్కరణపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది కాంగ్రెస్. నామినేషన్ను తిరస్కరించిన రిటర్నింగ్ ఆఫీసర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అత్యవసర విచారణ జరపాలని కోరింది. మీనాక్షిపై తెలంగాణలో అసలు క్రిమినల్ కేసే లేదని, కేవలం కోర్టు నోటీసు మాత్రమే ఉందని పిటిషన్లో పేర్కొంది. ఈ క్రమంలో కాంగ్రెస్ పిటిషన్ పై విచారణకు అంగీకరించింది సుప్రీంకోర్టు.

# గాంధీభవన్ చేరుకున్న కామారెడ్డి పంచాయితీ

## క్రమశిక్షణ కమిటీ ముందు

## హాజరైన చంద్రశేఖర్ రెడ్డి

హైదరాబాద్,జూన్11 (ప్రజా వీక్షణం)

కామారెడ్డి పంచాయితీ మరోసారి గాంధీభవన్‌కు చేరింది. గురువారం పార్టీ నేత చంద్రశేఖర్ రెడ్డి.. క్రమశిక్షణ కమిటీ ముందు హాజరై వివరణ ఇచ్చారు. సీనియర్ నేత షబ్బీర్ అలీ వల్లనే కామారెడ్డిలో 20 ఏళ్లుగా పార్టీ గెలవడం లేదని చెప్పారు. గత 20 రోజులుగా కామారెడ్డి పంచాయితీ.. కాంగ్రెస్ పార్టీలో హైటెన్షన్ వాతావరణాన్ని నెలకొల్పింది. సీనియర్ నేత షబ్బీర్ అలీ, జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి మధ్య వివాదం చెలరేగింది. వీరిద్దరూ రెండు గ్రూప్‌లుగా విడిపోయి ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. పార్టీకి నష్టం చేస్తున్నారంటూ షబ్బీర్ అలీపై చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. అలాగే చంద్రశేఖర్ తనను తిట్టారంటూ షబ్బీర్ అలీ ఆరోపించారు. షబ్బీర్ అలీ ఫిర్యాదు మేరకు చంద్రశేఖర్ రెడ్డికి క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది. దీంతో ఈరోజు క్రమశిక్షణ కమిటీ ముందు చంద్రశేఖర్ హాజరయ్యారు. తనపై వచ్చిన ఆరోపణలన్నింటిపైనా లిఖితపూర్వకంగా క్రమశిక్షణ కమిటీకి వివరించారు. షబ్బీర్ ఆలీ తీరుతో కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతోందని, ఆయన్ను పార్టీ బాధ్యతల నుంచి పూర్తిగా తప్పించాలని చంద్రశేఖర్ రెడ్డి చెప్పారు. రెండు రోజుల క్రితం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన షబ్బీర్ అలీ ఆడియో వైరల్ అవుతోంది. దీనిపై కూడా క్రమశిక్షణ కమిటీకి చంద్రశేఖర్ రెడ్డి వివరణ ఇచ్చినట్లు సమాచారం.

# విధి నిర్వహణలో ఆలసత్వం వహిస్తే చర్యలు తప్పదు

## - వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్





ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జూన్ 11 (ప్రజా వీక్షణం న్యూస్)

నిర్వహించాల్సిన విధులను నిర్వహించ కుండా అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలియజేసారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని గురువారం కిట్స్ కళాశాల సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సమా వేశంలో తోలి సారిగా గతం లో ఎన్నడు లేని విధంగా సిసిటిఎనఎస్ అప్లికేషన్ 2.0 ద్వారా పోలీస్ కమిషనర్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు కేసుల దర్యాప్తు, నేర నియంత్రణ కోసం సంబంధిత పోలీస్ అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమీషనర్ అనలైన్ పద్దతిలో సంబంధి త స్టేషన్ అధికారులను అడిగి తెలుకోవడంతో పాటు, పెండి ంగ్ కేసుల, కేసుల పురోగతికై తీసు కోవాల్సిన చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులు సూచనలు, సలహాలను అందజేసారు. అనంతరం అధికారు లను ఉద్యేశిస్తూ పోలీస్ కమిషనర్ మాట్లాడు తూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లను స్టేషన్ అధికారులు వ్యక్తి గతంగా వెళ్ళి తనిఖీ చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో విద్యా సంస్థల 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పోగాకు ఉత్పత్తుల విక్ర యాలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, రానున్న విద్యా సంవత్స రాన్ని పురస్కరించుకోని విద్యా ర్థుల భద్రతను దృష్టిలో పెట్టుకొని విద్యా ర్థులను పాఠశాలలకు తరలించే స్కూల్ బస్‌ల స్థితిగతులపై స్థానిక పోలీస్ అధికారులు వ్యక్తిగతంగా వెళ్ళి బస్సుల ను తనిఖీ చేయాలని ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన వరుస సంఘటనల ను దృష్టిలో వుంచుకోని నగరంలో నేపాల్ దేశానికి చెందిన పౌరులు ఎక్కడ పనిచేస్తున్నారు, ఎక్కడ నివస్తున్నారు, ముఖ్యంగా ఇండ్లల్లో పనిచేసే వారి వివ రాలను సేకరించాలని రాబోవు లోక్ ఆదాలత్ ద్వారా పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యే విధంగా అధికారులు కృషి చేయాలని, పెండింగ్ కేసులను పరిష్కరించడంతో పాటు, పెండింగ్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను త్వరగా పరిష్కారించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సమా వేశంలో డిసిపిలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, దార కవిత, అదనపు డిసిపిలు రవి, బాలస్వామి, ప్రభాకర్ రావు, సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, సబ్ ఇన్స్‌స్పెక్టర్లు పాల్గోన్నారు.

# రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్‌కు మంగళం

## - ధాన్యం సేకరణలో తీవ్ర నిర్లక్ష్యంగా ప్రభుత్వం

## - తరుగు, రవాణా పేరుతో రైతుల నుంచి 1200 కోట్లు దోపిడీ

## - రైతు పక్షాన తెలంగాణ రక్షణ సేన పోరాటం

## - నల్లగొండలో రైతు రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత

నల్గొండ,జూన్11 (ప్రజా వీక్షణం)

తరుగు, రవాణా పేరుతో రైతుల వద్ద నుంచి రూ.1200 కోట్లు కప్పం కట్టించుకున్న సిగ్గు లేని ప్రభుత్వం ఇదంటూ రేవంత్ రెడ్డి సర్కార్‌పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం నల్గొండలో రైతు సమస్యలపై ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. రైతు డిస్కం పేరుతో ఉచిత విద్యుత్ ఎత్తివేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వ్యవసాయశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించలేదని విమర్శించారు. మట్టి తల్లిని అలుసుగా చూస్తూ వ్యవసాయాన్ని కర్మకు వదిలేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలకు ఉక్కు సంకల్పం ఉంటే వ్యవసాయ రంగంలో అద్భుతాలు చేయవచ్చని స్పష్టం చేశారు. వ్యవసాయాన్ని ఒక పరిశ్రమగా గుర్తించి పారిశ్రామిక వేత్తలకు ఇస్తున్న సౌకర్యాలు రైతులకు కూడా ఇవ్వాలని ప్రభుత్వానికి ఈ సందర్భంగా కవిత సూచించారు. రైతును రాజు చేసేందుకు తెలంగాణ రక్షణ సేన ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని వివరించారు. అన్నదాతల కష్టాలను, వారి గొంతుకను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే నల్లగొండను వేదికగా ఎంచుకున్నట్లు టీఆర్ఎస్ చీఫ్ కవిత స్పష్టం చేశారు. ఉచిత విద్య, వైద్యం, యువతకు ఉపాధి, సామాజిక న్యాయంతో పాటు.. రైతుకు గౌరవం ఇవ్వడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని ఆమె ప్రకటించారు. రైతు భరోసా, రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కవిత ధ్వజమెత్తారు. పంట చేతికొచ్చినా రైతులకు పెట్టుబడి సాయం అందలేదని.. మృగశిర కార్తె ప్రారంభమైనా ఇప్పటివరకు రైతు భరోసా నిధులు విడుదల కాలేదని మండిపడ్డారు. పెట్టుబడుల కోసం అన్నదాతలు మళ్లీ అప్పులు, తాకట్టుల వైపు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు ధాన్యం కొనుగోళ్లలో రవాణా భారాన్ని రైతులపైనే మోపడమే కాకుండా.. క్వింటాకు 6 కిలోల తరుగు పేరుతో దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటివరకు వ్యవసాయ శాఖపై ఒక్క సమీక్ష కూడా నిర్వహించకపోవడం.. రైతుల పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. మూడుసార్లు రైతు భరోసాను ఎగ్గొట్టారని, రుణమాఫీ కూడా పూర్తి కాలేదని.. కేవలం ఎన్నికల సమయాన్నే చూసి నిధులు విడుదల చేస్తున్నారని విమర్శించారు. రైతులు పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం నిద్ర లేస్తోందని కవిత దుయ్యబట్టారు. నల్లగొండ జిల్లా ప్రాజెక్టులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందని కవిత ఆరోపించారు. జిల్లాలో రిజర్వాయర్ల నిర్మాణాన్ని నిర్లక్ష్యం చేశారని.. మునుగోడు, దేవరకొండ ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా నల్లగొండకు కూడా నీళ్లు ఇవ్వాలని కోరారు. మరోవైపు అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తామన్న హామీ ఎటు పోయిందని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వంలో ఉన్న మంత్రులే పెద్ద ఎత్తున అసైన్డ్ భూములను కొనుగోలు చేస్తున్నారని.. ఆ భూముల రక్షణ కోసం రైతులు పోరాడాలని పిలుపునిచ్చారు. 'రైతు డిస్కం' పేరుతో ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసేందుకు, విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందని హెచ్చరించారు.తెలంగాణ రక్షణ సేన అనే ఈ కొత్త పార్టీకి, ప్రజల పక్షాన నిలిచే తమ పోరాటానికి ప్రజలందరూ సలహాలు, సూచనలు అందించి మద్దతుగా నిలవాలని కవిత కోరారు. రౌండ్ టేబుల్ సమావేశంలో 10 తీర్మానాలు ఆమోదించినట్లు కవిత తెలిపారు. రైతు డిస్కం వద్దని, యూరియా యాప్ తీసేయాలని, బకాయి పడ్డ రైతు భరోసా తక్షణమే అందించాలని, కౌలు రైతులను గుర్తించి వారికి రైతు భరోసా ఇవ్వాలని, రైతు కూలీలకు రూ.12 వేలు ఇవ్వాలని, మూసీ నదిలో కాలుష్యాన్ని నివారించాలని, నిమ్మ, బత్తాయి రైతులకు అండగా నిలవాలని, పత్తి రైతుల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవాలనపి, రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణతో భవిష్యత్ ఉద్యమాలు చేయాలని తీర్మానించారు. .

# పారదర్శకంగానే డీఎస్సీ నియామకాలు

## - 'సర్టిఫికెట్ వెరిఫికేషన్' పై కనీస అవగాహన లేని జగన్ - ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

అమరావతి,జూన్11 (ప్రజా వీక్షణం)

పారదర్శకంగా జరిగిన డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల్లో కూడా వైఎస్ జగన్ గొడ్డలి రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మండిపడ్డారు. వైసీపీ నేతలకు 'సర్టిఫికెట్ వెరిఫికేషన్' అంటే ఏమిటో కూడా కనీస అవగాహన లేదని టీడీపీ ఎమ్మెల్సీ ఎద్దేవా చేశారు. వైసీపీ తమ రాజకీయ విద్రోహ కార్యకలాపాల కోసం నిరుద్యోగ యువతను వాడుకుంటోందని విమర్శించారు. గురువారం రాజధాని అమరావతిలో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. 'నవ్వి పోదురు గాక నాకేటి సిగ్గు' అన్న చందంగా జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ సాగిందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతి ఆరోపణను ఆధారాలతో సహా నిరూపిస్తుంటే.. జగన్ కళ్లున్నా చూడలేని కబోదిలా మాట్లాడుతున్నారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. వైసీపీ ముఠా కంటే తీవ్రవాదులు, ఉగ్రవాదులే నయమని.. వారి కంటే దారుణంగా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాది సెప్టెంబర్ 15వ తేదీన అభ్యంతరాలన్నింటినీ సమగ్రంగా పరిశీలించిన తర్వాతే డీఎస్సీ 'ఎ÷నైల్ సెలక్షన్ లిస్ట్' విడుదల చేశామని గుర్తు చేశారు. ఎస్‌సీఈఆర్టీ నిపుణుల ప్రత్యేక భద్రత నడుమ మొత్తం ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని వివరించారు. సమాచార వ్యవస్థ లేని రోజుల్లో ఆఫీసుల వద్ద రిజల్ట్స్ నోట్స్ పెట్టే వారని.. కానీ నేడు అంతా ఆన్‌లైన్‌లో స్పష్టంగా ఉందన్నారు. వైసీపీ హయాంలో దొంగ సర్టిఫికెట్లతో అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చిన చరిత్ర ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి వివరించారు. ఇంటర్ కాలేజియేట్ క్రికెట్ పోటీల్లో కేవలం పాల్గొన్న వారికి దొంగ సర్టిఫికెట్లతో సచివాలయ ఉద్యోగాలు కట్టబెట్టారని విమర్శించారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడ గురించి తెలియకుండా వైఎస్ జగన్ సచివాలయ ఉద్యోగాలు ఇచ్చారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. సచివాలయ ఉద్యోగాల్లో క్రీడాకారులకు న్యాయం చేశానని జగన్ సిగ్గు లేకుండా అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా దేశవ్యాప్తంగా ఆమోదించిన 65 ఆటల జాబితానే పోర్టల్‌లో ఉంచామని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి వివరించారు. అందులో కూటమి ప్రభుత్వం సొంతంగా చేర్చిన ఆట ఒక్కటి కూడా లేదన్నారు. యాదయ్య అనే క్రీడాకారుడు సరైన సర్టిఫికెట్స్ సమర్పించ లేదు.. ఆ విషయమే అతడు గ్రీవెన్స్‌లో కూడా ఒప్పుకున్నారని వివరించారు. డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్న బొంత రోశయ్య అనే వ్యక్తిపై ఫోన్ నెంబర్‌తో సహా ఎఫ్ఐఆర్ నమోదైందని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి తెలిపారు.వ్యవస్థలను మేనేజ్ చేసే వైఎస్ జగన్‌కు..7 ఏళ్ల లోపు శిక్ష పడే కేసుల్లో నోటీసులు ఇచ్చి వివరణ తీసుకుంటారనే కనీస చట్ట పరిజ్ఞానం కూడా లేదా? అంటూ వైసీపీ అధినేతను ఆయన ప్రశ్నించారు. దేశంలోనే అత్యంత అవినీతిపరుడైన జగన్మోహన్ రెడ్డి.. నేడు అవినీతికి వ్యతిరేకంగా పోరాడతాననడం హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ÷ూజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు డీఎస్సీ స్కామ్‌పై చర్చించే దమ్ము వైఎస్ జగన్‌కు ఉందా? అని సవాల్ విసిరారు. కూనా రవికుమార్, భరత్‌లపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపించాలని మొన్ననే వైసీపీకి ఛాలెంజ్ చేశామని గుర్తు చేశారు. దమ్ముంటే ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు రావాలని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి సవాల్ విసిరారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com